# నిర్గుణ నిర్వికల్ప స్థితి నుండి సవికల్ప సుగుణస్థితిలోకి వచ్చి సృష్టిని ప్రారంభించి బ్రహ్మణ్ణ లక్షణము కలిగి వాక్కబృహితం కల్గిన మొదటి కవిరాజు యితడే! ఇతడే జ్యేష్ఠ రాజమ్!



**క**లిత శుండాదండ గండూషి షిన్ముక్త
సప్తసాగరమహాజలధరములు
వప్ర క్రియాకేళి పశవి శీర్ణ సువర్ణ
మేదినీధర రత్నమేఖలములు
పక్వ జంబూ ఫల ప్రకట సంభవనా
చుంబిత భూ భృత్వత్కదకంబుకములు
వికట కండూల గండక దేహమండలీ
ఘట్టిత బ్రహ్మాండ కర్వరములు
శాంభవీశంభులోచనోత్సవకరములు
వాసవాద్యమృతాశన వందితములు
విఘ్నరాజమధోల్లాస విభ్రమములు
మించి విఘ్నోపశాంతిగావించుగాత!

**స**మస్త బ్రహ్మాండమును నిండిన గజానుని ఆకృతి బ్రహ్మాండము. తన తొండముతో ఏడు సాగరముల నీరు పుక్కిట పట్టి పైకి విర జిమ్మితే అవి మహామేఘాలైనవి. మత్తగజముల దురంత తీరుటకు కొండను రాచుకున్నట్టు, ఈ బ్రహ్మాండమూర్తి గోళములతో ఒరిపిడి పెట్టుకుంటున్నాడు. అవి ఒకటి కాదు, రెండు కాదు. ఎన్నో బ్రహ్మాండ మండలములు! గణపతి భారీ శరీరమందు చిన్నచిన్న పుర్రెల్లా ఉన్నాయ్. అతడు విరాట్పురుషుడు కనుకనే ఆది పూజకు అతడే సర్వేశ్వరుడు. మిగిలిన దేవతలు త్రిమూర్తులతో సహా అందరు ఆ గణనాథుని సృష్టే!

అటుపిమ్మట శివపార్వతులనను గ్రహించుటకు పుత్రుడైనాడు. దేవతల రక్షణ కోసం గజాసురుణ్ణి సంహరించాడు! ఎన్నో గణేష్ లీలలు ప్రదర్శించి, నర్తించి, నాట్యానికి స్ఫూర్తినిచ్చినవాడు! అంతరిక్షంలోని సిద్ధమండలానికి గణనాథుడితడే! 'మూలాధారం లేని గణనాథుడు పైకి అధిరోహించి, హృదయస్థానం వరకూ వెళ్ళి ఆయనే విష్ణువయ్యాడు. అందుకే!

**శు**క్లాంబరధరం విష్ణుమ్
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్
సర్వవిఘ్నోప శాంతయే!
జ్యేష్ఠరాజం బ్రహ్మాణాం
బ్రబ్రహ్మణ స్వత అనశృణ్వన్
ఊతిభి స్సీదసాధనం.

- అనుచు తొలి వందనం
చందనం ఆయనకే
సమర్పిస్తున్నాం -

ప్రముఖాంధ్రను శత సంవత్సర దీర్ఘమాయుః
అని ఆదిదేవుడు దీవెనలందు గాక!

# సింహకిశోరం వంటి తెలుగు పెద్దల తెలుగు భాషా సారస్వతాన్ని పౌరుషాన్ని, ప్రపంచ తెలుగు పెద్దలకు తెలియచేయడానికై పందొమ్మిది వసంతాలు సేవను పూర్తిచేసుకుని



**౨౦ వ వసంతలోకి**

**రావడానికి ఎంతమంది పెద్దలు సహకరించారో !**
**వారందరికీ వందనములు!**

అశోక చక్రవర్తి ధర్మచక్రంలో నాలుగు సింహాలున్నాయ్.
అలాగే నాలుగు సాగరాల మధ్యనున్న భూమండలంలో
చతుర్వేదసారంగా (ప్ర)వర్ధిల్లిన తెలుగు
భాష, చాతుర్వర్ణ ప్రతిభనూ వివరించడానికి
నాకున్న ఆర్యవైశ్యుల మిత్రుల చతుర్రంగ
బల ప్రతిభా సహకారంతో నిర్వర్తించ కలిగినందుకు
వారందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాను.
నా కుటుంబ సభ్యుల పూర్ణ సహకారం లేకున్నచో ఈ బృహత్సాహస
ఉద్యమం నెరవేరేది కాదు. ముగురమ్మల మూలపుటమ్మగ భారత భారతి
నా కలానికీ, సంకల్పానికీ బలమిచ్చింది; ఏడుకొండలతేడు
వేంకటేశ్వరుడనుగ్రహించాడు.

ఆరు పదుల వయసులో ఆరంభించి, ఎనిమిది పదుల
వయసు వరకూ కొనసాగించడానికి కోటి వేల్పుల
వేంకటేశ్వరుడు, తెలుగు తల్లి ఆశ్శీఃశతములే కారణమ్యాయి.
ఇప్పటికెందరో (ప్ర)ముఖాంధ్ర నందుకుంటున్న
వారందరూ, వారి వారి ఆర్థిక సంపదననుసరించి,
ఆర్థికంగా ఆదుకోవాలని అర్థిస్తున్నాను.

**తెలుగు తల్లికి వందనం**
**తెలుగు భాషకు వందనం!**
**తెలుగువారికి వందనం!**



# ప్రముఖాంధ్ర



ప్రపంచ తెలుగుల మానస పత్రిక

జనవరి 2014

సంపుటి : 20 229 సంచిక : 1

## 2014 సంవత్సరమా! సర్వసంపత్కరముగా వర్థిల్ల చేయవమ్మా! మంచుకన్ననూ చల్లనైన మనసులున్నవని చెప్పలేకున్నాం! మంచిని ప్రేమించి పెంచు మమతలు మావని ఇంచుకైన అనలేకున్నాం!

**2013**వ సంవత్సరానుభవం పొందిన మనుజుల మనసుల్లో మంజులత్వం లేదని ఆవేదన, తరగని ఆక్రందన మనుష్యులను పిప్పిచేసి పిపీలకాలకు ఆహుతి చేసిన ఆవేదనతో కడచింది. సర్వమానవులు శ్రీయుతులై, చిరాయువులై సంపన్నులై జీవితసౌఖ్యమూ, చిత్తశాంతినీ పొందుతారనుకున్న 'విజయ' నామసంవత్సరం అజేయంగా మానవుణ్ణి చెయ్యని అపరాధములకు శిక్ష వేసింది.

నోటి దురుసుగల నాయకులు ఎక్కువయ్యారు. వారి నాలుకలు తాటి పట్టల కన్నా బండబారిపోయాయి. రాక్షసులెవరో, సాత్వికులెవరో తెలియడం లేదు. ఒకరిపొడ ఒకరికి కిట్టదు. అసూయ, ద్వేషం, దౌర్జన్యం, దౌష్ట్యం, పదవీదాహం మనుష్యుల్ని పొదవిపట్టుకున్నది. సంకటాలే వెంకటరమణా అంటూ సంకటములు బాపుము వేంకటరమణా! అని ఆయనకు పొరుల దండాలు పెట్టి ఆయన హుండీలో అపరాధ మొక్కులు ముడుపులు వేసి, లెంపలేసుకొని వస్తున్నారు.

భారతీయత అనునది మృగ్యమైనది. తెలుగు తల్లిని రెండుగా చీల్చేసారు. ఒక ప్రాంతం ఆంధ్రులదని, మరొక ప్రాంతం తెలుగు తెలంగాణాదనీ తీర్మానం చేసి, భూమినీ, తల్లినీ వేరు చేసేసారు. **వేమన చెప్పినట్లు భూమి నాదన్న భూమి ఫక్కున నవ్వు అన్నట్లు పంపకాల నెంచుకుంటున్నారు.** కాంగ్రెసు అధిష్టానం దీనికి 'సై' అన్నది. 'విభజించి పాలించు' అను దుష్టసామ్యంగల వారున్నపాలనలో దేశం పడరానిపాట్లు పురిటినొప్పులు పడుతోంది. పాలనా దౌష్ట్యాన్ని ప్రకృతి ఒక కంట చూస్తూనే ఉన్నది.

కొండలను కూల్చేయడం, అడవులను కొట్టేయడం, పంటపొలాలూ, దహనవాటిక చిరునామాలు చెరిపేసి, అంతస్థుల కంతస్థుల భవనాల్ను కట్టివేస్తూ వాయు వెలుగు ప్రసరణులకు అంతరాయం కల్పిస్తూన్నారు.

**వేడ్కమీర వచించుటకు ఏడుకొండలవాడు దశావతారుడేయమ్మా!**

**ఊహనెరింగినప్పట్నుంచి తెలుగుతల్లి వసబోసి పంచింది. షష్టాబ్ది వయసు నుంచి తెలుగు భాషాపస వచించేట్టు 'ప్రముఖాంధ్ర' వచస్సు పెంచుతూ వచన్సత్తా యిచ్చిన దశావతారుడీ వేంకటేశుడమ్మ!**

మన వాతావరణం వేడెక్కి నీటి కరవు ఏర్పడుతున్నది. అడవిని నరికేస్తున్నందున ఆ అడవుల్లోని క్రూరమృగాలు, విషనాగులు కొండనాగులు జనవాసాలకు చొరబడుతున్నాయ్. జనవాసాల్లో ఉండే ఉద్యమకారులు అడవుల కేగి, భూమిని దొలిచి మారణ మందు సామగ్రిని పెట్టి, వేలాది రక్షక భటుల మరణానానికి కారణమవుతున్నారు

దేవాలయాలకు వెళ్ళే భక్తులు పెరిగారు. భక్తితో భుక్తినీ ముక్తినీ సాధిద్దామనే వారేగాని, ఒక్కడూ నా దేశాన్ని రక్షించు దేవుడా యని కోరేవాడు లేడు. అధర్మం పెచ్చుపెరుగుతున్ననూ, ఆయనా కలుగచేసుకోవడం లేదు. హిందువులు దైవంగా కొలిచే 'గోవు'ను వధ్యశాలకు పంపుతున్నారు. జ్ఞాన బోధచేసే బ్రాహ్మణునికి స్థానం లేకుండా చేస్తున్నారు.

విశ్వంలోని సకల ఆత్మలకు, ఆత్మ, అంతరాత్మ అదృశ్య అద్భుత, ఆనందపు పులకింతలతో అంతరాత్మలను మేలుకొల్పిన మహత్తరశక్తి గలది మన ఆంధ్ర దేశమే!!

పంచ విషయ భోగాలకు, బానిసకాని పరమయోగులు, మహర్షులు, మహాత్యాగులు, బ్రహ్మజ్ఞానులలు, అవధూతలు, మనదేశంలోనే జన్మించారు. పవిత్ర, పరమపవిత్ర పుణ్యభూమి మన భరతదేశం.

సమస్తదేశాల్నుండీ, సమస్త మతాల్నుండీ పరపీడితులై, శరణాగతులై వచ్చిన వారికి మన దేశమే ఆశ్రయం కల్పించింది. అట్టి మన ఆంధ్రదేశంలోనే సత్యానికీ, సఖ్యానికీ, ధర్మానికీ స్థానం లేక పోవడం, ఎవరికివారు విడి పోవాలనుకోవడం, సామాన్య, మధ్యతరగతి పౌరులకు బాధాకరంగా ఉన్నది.



**పరుల బాధలలోన పాలుపంచుకొనుచు చేతనైన మేలు చేయుమయ్య మేలుసేయుట కొఱకై మేనునిచ్చె దేవుడు తేనెలొలుకు తెలుగు భాషల చిట్టి తెలుగు పట్టి** – అని సుసూక్తి వలె సీమాంధ్ర తెలంగాణా తెలుగువారి సఖ్యత గొలుపుమమ్మ **2014 సంవత్సరమా** అంటూ ప్రార్థిస్తున్నాను.

బుధజన విధేయుడు

**– గోటేటి శ్రీరామారావు**

Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**



మానవజాతి సంకుల సమరాలతో సమసిపోతూ, సుస్థిర సుఖ శాంతులు కోల్పోయి, శాంతి సహనం విడిచిపెట్టి, పరస్పర వైషమ్యాలతో వినాశనానికి, హింసాప్రవృత్తులకీ లోనవుతూ నెత్తుటి ఏరులు పారిస్తూ, సమైక్యతని మర్చిపోయి, విచ్ఛిన్నకర మనోవైకల్యాలకి బానిసలవుతున్న తరుణంలో మకర సంక్రాంతి పర్వదినం సమస్త మానవాళి అంతరాంతరాలలో దివ్యజ్ఞానజ్యోతిగా ప్రజ్వలించి పాశవికావేశ తిమిరాల్ని పారద్రోలాలని కోరుకుందాం!

# నిత్యనూతన ప్రవంతిగా సంక్రాంతి

మానవులు సౌరమానాన్ని అనుసరించినా, చాంద్రమానాన్ని అనుసరించినా కాలచక్రాన్ని నడిపించే సూర్యభగవానుడు మాత్రం నిరంతరం ద్వాదశ రాశీభూత పథగామిగానే సృష్టి, స్థితి, లయ కారకుల ఆదేశాల్ని పాటిస్తూ చరిస్తూ వుంటాడు. ఇలా ఆయన అవిరళంగా కొనసాగించే ప్రయాణంలో మకరరాశిలో ప్రవేశించే సమయాన్నే భారతీయులు ఆనందోత్సాహాలతో సంక్రాంతి పర్వదిన నేపథ్యంలో ఎన్నో పురాణగాథలు, ఐతిహాసిక కథా కథనాలు, చారిత్రక సత్యాలు జనుల మదిలో చోటు చేసుకున్నాయి.

ప్రతి నెలా ఒక రాశి నుంచి మరో రాశిలోకి సూర్యుడు ప్రవేశిస్తూ మకర రాశిలో ప్రవేశించే దినాన్నే భారతీయులు ఎంతో పవిత్రంగా భావిస్తూ ప్రాముఖ్యతనిస్తూ వున్నారు. సంక్రాంతి నుంచి సూర్యుడు ఉత్తరాభిముఖుడై తన యానాన్నిసాగిస్తాడు. అందువల్లనే ఈరోజుని ఉత్తరాయణ పుణ్యకాలంగా భావించి పితృతర్పణాలు గావించి జన్మపునీతం చేసుకుంటారు. మకర సంక్రాంతితోనే వైష్ణవ ధర్మవిశిష్టతతో కూడుకున్న ధనుర్మాసం ముగియడం కూడా ఒక విశేషమే.

సాధారణంగా ప్రజలు మకర సంక్రాంతిని భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ అని నాలుగు రోజల పండుగగా జరుపుకోవడం దక్షిణ భారత దేశంలో అనాదిగా వస్తున్న ఆచారం. భోగి పండుగనాడు చలి వణికిస్తున్నా లెఖ్ఖచేయకుండా తలంటి స్నానం చేసి ఇంటి ముంగిట భోగి మంటలు వేస్తారు.




గొబ్బిళ్ళతో ఇంటి ముందరి భాగాన్ని అలంకరించి హరిని కీర్తించే భక్తులకు సాక్షాత్ శ్రీకృష్ణుడే హరిదాసు రూపంలో వస్తాడని సంకేతం. ఆయన తలమీద గుమ్మడికాయ ఆకారంలో గల పాత్ర గుండ్రంగా ఉండే భూమికి సంకేతం. దాన్ని తలమీద పెట్టుకొని ఉండటం శ్రీహరి అయిన తానే భూమిని ఉద్ధరిస్తున్నాడని సంకేతం. హరినామ కీర్తన చేస్తూ రావడం తను ఏ భోగాలకూ లొంగను కేవలం హరినామ సంకీర్తనకే వచ్చేవాడిననీ తనకు తమపర భేదాలు లేవనీ ప్రతి ఇంటికీ తిరుగుతూ వస్తాడనే సంకేతంగా చెప్పాలి!

సాయంత్రం వైభవంగా బొమ్మల కొలువు తీర్చిదిద్ది పేరంటాళ్ళను పిలిచి ముత్తైదువుల కాళ్ళకు పసుపు, పారాణీ రాసి, వాయన తాంబూలాలు ఇచ్చి – కాళ్ళకు నమస్కరించి వారి ఆశీర్వాదాలు అందుకుంటారు – జన్మ ధన్యమైందని మురిసిపోతారు. తరుణులందరూ తెలుగు నాట పులగం, తమిళనాట పొంగలి, సామూహికంగా వండి సూర్యభగవానుడికి సమర్పించడం కూడా అనాదిగా వస్తున్న సంప్రదాయమే! ఈ సంక్రాంతి పర్వదినాన పొంగలి వండటం పరిపాటి కనుకనే తమిళ ప్రజలు సంక్రాంతి పండుగని 'పొంగల్' అని కూడా వ్యవహరించడం మనకు తెలిసినదే. ఇక తెలుగు కుటుంబాల్లో అరిశెలు, చెక్కినాలు, పాలకాయలు తయారుచేయకుండా సంక్రాంతి పండుగకి ఒక సార్థకత, సంపూర్ణత్వం చేకూరదనే చెప్పాలి. ప్రతి ఇంటా ఆడపడుచుల సందడులతో, ఇంటి ముంగిట రంగు రంగుల రంగవల్లుల మధ్య పూవులతో అలంకరించి పేర్చిన గొబ్బెలతో, హరిదాసుల పాటల పరవళ్ళతో, గంగిరెద్దుల చిత్రవిచిత్ర విన్యాసాలతో, ఎడ్ల పందేలతో అలరారే ఈ సంక్రాంతి పర్వదినం రోజున ప్రతి ఇంటి వారూ మకరధ్వజుడు, పుష్పబాణ సంధాన చతురుడూ అయిన మన్మథుని మధుర శృంగార భావం చెరగకూడదన్న సత్సంకల్పంతో చెఱుకు గడల్ని తమ ఇంటి గుమ్మాలకు అలంకరించం కూడా ఈరోజు ఆనవాయితీ విరిసినా. కొత్త పెళ్లికొడుకులు అత్తవారింటికి వచ్చి – మరదళ్ళతో, బావమరదులతో, అత్తమామలందించే కానుకలు అందుకుంటూ, వారి ఆశీర్వాదాలు పొందుతూ చలోక్తుల, పరదాల నడుమ సంక్రాంతి ఆనందోత్సాహాల్ని నింపుతుంది.

## సంక్రాంతి వెనుక పురాణం

సంక్రాంతి పర్వదినాన సూర్యుడు మకర రాశి అధిపతి, తన కుమారుడు అయిన శనీశ్వరుని ఇంట ప్రవేశిస్తాడు. పురాణ కథనానుసారం, ఇరువురూ



## సంక్రాంతి వచనాలు

సూర్యుడు వివేకానికీ, జ్ఞానానికీ, ఆధ్యాత్మికతకీ ప్రతీక, మనం మన జీవితాలలో, క్రాంతి అనే గాఢాంధకారంలోంచి బయటపడి, మనలోని అంతర్జ్యోతిని వెలిగించుకొని, దేదీప్యమానంగా ప్రకాశింపజేసుకుని, ఆనందమయ లోకంలో విహరించడానికి మన పూర్వజ్ఞులు నిర్ణయించిన పుణ్యపర్వమే మకర సంక్రాంతి. నాటినుంచీ క్రమక్రమంగా మనలో పవిత్రతా, మేధ, విజ్ఞానం, సూర్యకిరణ జ్వాలలా మరింత తీక్షణం కావాలి. **– స్వామి వివేకానంద**

సత్య, సంశోధకులూ, యోగపదగాములూ, భక్తులూ, మానవజాతిని నిర్వ్యాజంగా ప్రేమించే మహనీయులు మహాశక్తి సమన్వితుడైన సూర్యారాధకులే. అంచేతే, **'సూర్యః ప్రత్యక్ష దేవతా'** అని భారతీయులు ప్రగాఢ విశ్వాసం. చర్మచక్షువులకి గోచరించే ఏకైక ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడు. మనం, దేవుడినీ, ఆయన అద్భుత నిర్గుణ రూపాన్ని తిలకించలేకపోవచ్చు. కాని, ప్రకృతికి ఆయన ప్రసాదించే పరమాద్భుత శక్తులలో, ఆయనని అవలోకించి, ఆరాధించవచ్చు. రోజూ, మనం ఈ సత్కర్మ ఆచరించినా, అవలంబించ లేకపోయినా, కనీసం, మకర సంక్రాంతి నాడైనా సూర్యనారాయణుడిని ఆరాధించి, యీ వసుధావలయంలోని జీవరాసులకి చైతన్యస్ఫూర్తి కలిగించినందుకు అనేక కృతజ్ఞతలు తెలియజేసి తీరాలి. **– స్వామి కృష్ణానంద**

ఒక సంవత్సర కాల వ్యవధిని ఆరు ఋతువులుగా విభజించిన పరమాత్ముడికి, నా నమస్కారాలు. మకర సంక్రాంతినాడు, ఉత్తరాభిముఖుడై పయనించే సూర్యదేవుడికి, నా జయజయ ధ్వనాలు. **– అజ్ఞాత ఋషి**

బద్ధవిరోధులే అయినా మకర సంక్రాంతి రోజున సూర్యభగవానుడు విధిగా తన కమారుడు శనితో సమావేశమవుతాడు. ఒక నెల రోజులు కొడుకు ఇంటనే గడుపుతాడు. ఈవిధంగా ఈ పర్వదినం తండ్రీ కొడుకుల అనుబంధానికి కూడా ఒక సంకేతం అని చెప్పవచ్చు.

ఉత్తరాయణ పుణ్యకాలం దేవతలకు పగలుగా – దక్షిణాయనం రాత్రిగా భావించడంతో దేవతలు పగలులో సంక్రమించే మకర సంక్రాంతిని ఒక మహాపర్వదినంగా భావిస్తారు. ఉత్తరాయణ పుణ్యకాలాన్ని దేవమానంగా, దక్షిణాయణాన్ని పితృయానంగా భావించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.

ఇక సంక్రాంతి పర్వదినంలోనే శ్రీహరి రాక్షసుల్ని సంహరించి వారి తలలు నరికి మందర పర్వతం కింద పాతిపెట్టి, దేవతలకు సుఖశాంతులు ప్రసాదించాడని అందుకే ఈ పండుగని అశుభాల్లోంచి శుభాల్లోకి ప్రవేశించే సింహద్వారంగా భావించి పవిత్రంగా ఈ పండుగని జరుపుకుంటారు.

కపిల మహాముని ఆశ్రమ ప్రాంగణంలో భస్మమైన 60000 మంది సాగర మహారాజు కుమారులకు సద్గతులు కల్పించడానికి భగీరథ మహారాజు కఠోర తపస్సు చేసి గంగానదిని భూమికి అవతరింపచేసాడు. కపిల ముని ఆశ్రమమే నేటి గంగాసాగర్‌యని విశ్వాసం. సంక్రాంతి పర్వదినం నాడే భగీరథుడు ఆ 60 వేలమందికీ పరమ పవిత్ర గంగాజలంలో తర్పణలు అర్పించి శాపవిముక్తుల్ని చేసాడు. భగీరథుని కోరిక ప్రకారం పూర్వజుల శాపవిముక్తికి గంగా భవాని భూలోకంలో ప్రవేశించి చివరికి బంగాళాఖాతంలో కలుస్తుంది. ఏటా మకర సంక్రాంతి పర్వదినాన గంగానది బంగాళాఖాతంలో కలిసిన పవిత్ర సమయంలో లక్షలాది భక్తులు గంగానదిలో తమ పితృదేవతలకి తర్పణలిస్తారు.

మహాభారత యుద్ధంలో స్వచ్ఛంద మరణ శక్తిని కలిగిన భీష్మాచార్యుడు యుద్ధరంగంలో నేలకొరిగి తన భౌతిక శరీరం త్యజించడానికి సంకల్పించి అంపశయ్య మీద పవళించి, చివరికి మకర సంక్రాంతితో మొదలయ్యే ఉత్తరాయణ పుణ్యకాలంలోనే దేహత్యాగం చేసాడు. అందుచే మకర సంక్రాంతి మొదలయ్యే ఉత్తరాయణ పుణ్యకాలంలో మరణించినవారికి పునర్జన్మ ఉండదని ప్రగాఢ విశ్వాసం.


శీతాకాలాన్ని హేమంత ఋతువుగా చెబుతారు. హిమము అన్న సంస్కృత పదం నుండి ఉద్భవించినదే హేమము. అంటే మంచు. ఈ హేమంత ఋతువులో సూర్యుడు భూమికి దూరంగా ఉంటాడు. అందువల్ల భూవాతావరణం చల్లగా మారి క్రిమికీటకాదులు అనేకం పుట్టుకొస్తాయి. అందువలన వీటిని నివారించాలంటే, ఇంటిముంగిళ్ళలో పేడ కల్లాపి చల్లి, గుల్ల సున్నం పొడితో ముగ్గులు వేయడం వల్ల గుల్లసున్నంలో ఉండే కాల్షియం క్రిమికీటకాల్ని నాశనం చేసి ఇంటిల్లిపాదినీ ఆరోగ్యంగా ఉంచుతుంది.

పండిన పంటలు ఇళ్ళకు చేరి పంట భూములు ఖాళీ అవ్వడం వల్ల ఈ పంటచేలను ఆశ్రయించి తిరుగాడే కొన్ని కీటకాలు అక్కడ తావులేక ఇండ్ల మీదకు వచ్చిపడతాయి. అందువల్ల వరిపిండితో ముగ్గులు వేస్తే అవి ఇంట్లోకి చొరబడకుండా ముగ్గువేసిన వరిపిండిని ఆరగిస్తూ, అక్కడే ఉంటాయి. ఆవుపేడతో అలికి వేసి కళ్ళాపి చల్లడం వల్ల అవి అంతరిస్తాయి. ఆవుపేడతో వేసిన కళ్లాపి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి మనకి తోడ్పడుతుంది.

ఆడవారు ఒద్దికగా ఒంగి ఈ నెల రోజులూ ముగ్గులు వేస్తూ వుండటంవలన శరీరానికి వ్యాయామం ఏర్పడి, సర్వసాధారణంగా వారికి వచ్చే చిన్న చిన్న రుగ్మతల్నించి కాపాడుతుంది. వెన్నుపూసకు బలాన్నీ, శక్తిని ఇస్తుంది. అందువల్ల ఆరోగ్యవంతులైన మహిళలు కుటుంబ భారాన్ని ఆ సంవత్సరం అంతా మోయగల శక్తిని ఇస్తుంది. వారు నేర్చుకున్న ముగ్గుల్ని గుర్తుచేసుకుంటూ, చుక్కలు లెక్కపెట్టుకుంటూ, నెల పొడవునా పోటీగా ముగ్గులు వేయడం వల్ల వీరికి ధారణశక్తితో పాటు మెదడు చురుగ్గా పనిచేసే సామర్థ్యం చేకూరుతుంది.

### గొబ్బెమ్మల చుట్టూ గొబ్బియల్లో అని తిరుగుతారు

గొబ్బి అనే పదం గోపి అనే మాట నుంచే పుట్టింది. గోపి, గోపిక, గోపియ, గోబియ, గొబ్బియ, గొబ్బిగా రూపాంతరం చెందిందని పెద్దలు చెప్తూ వుంటారు.



కన్నెపిల్లలు గొబ్బిళ్ళు అమర్చినప్పుడు ముగ్గు మధ్యలో ఒక పెద్ద గొబ్బియను ఉంచి చుట్టూ చిన్న గొబ్బియల్ని అమరుస్తారు. పెద్ద గొబ్బిని శ్రీకృష్ణునిగా, తక్కినవి గోపికలుగా భావించి వారిచుట్టూ వలయాకారంలో ఒకరి చేతులు ఒకరు పట్టుకుని చుట్టూ తిరుగుతూ పాటలు పాడతారు. ఇది మన సంస్కృతిలో ముఖ్యమైన భాగం. మరికొన్ని ప్రాంతాల్లో పెద్ద గొబ్బియను సూర్యునిగా, చుట్టూ పేర్చిన గొబ్బియల్ని గ్రహాలుగా పూజిస్తారు. గొబ్బిలను గౌరీ దేవిగా భావించి చివరి రోజున సందె గొబ్బెను పెట్టి కన్నెపిల్లలు పాటలు పాడతారు. అలా చేస్తే కోరుకున్న భర్త లభిస్తాడని, తొందరగా వివాహం జరుగుతుందని అనాదిగా వస్తున్న నమ్మకం. అంతేకాక రంగురంగులా తీర్చిదిద్దిన రంగవల్లుల మధ్య గొబ్బెమ్మలు పెట్టడం అంటే ఆకాశంలోని చుక్కల్ని ఇంటి ముంగిట పెట్టినట్లేనని ఖగోళశాస్త్ర రహస్యాలెన్నిటినో తెలియచేసేందుకే గొబ్బెమ్మల సంప్రదాయం ఏర్పడిందని మరి కొందరి అభిప్రాయం. ఇలా గొబ్బెమ్మలవెనుక అనేక అంతరార్థాలు దాగివున్నాయి.

### సంక్రాంతి వేడుకలు - బుడబుక్కలవాళ్లు

పగటి వేషధారులు, రకరకాల జానపద వినోద కళాకారులు వాకిట ముంగిట వస్తారు. ఈ పండుగకు దాదాపు నెలరోజుల ముందునుంచే – అంటే ధనుర్మాసం ఆరంభం నుండే – ప్రతీరోజు తమ ఇళ్ళ ముంగిళ్ళను రంగవల్లులు, గొబ్బెమ్మలతో అలంకరిస్తారు. ముగ్గులు వేయటానికి ప్రత్యేకంగా బియ్యపు పిండిని వాడతారు. కళ్లం నుంచి బళ్ల మీద ధాన్యం బస్తాలు వస్తూ ఉంటాయి. భోగినాడు భోగిమంట విధిగా వేయవలసిందే. ఆ సాయంత్రం పేరంటంలో పిల్లలకు భోగిపళ్లు పోయాలి. ఈ పెద్ద పండుగకు కొత్త అల్లుడు తప్పనిసరిగా అత్తవారింటికి వస్తాడు. మరదళ్ల ఎకసెక్కాలకు ఉడుక్కుంటాడు. కోడిపందాలు, ఎడ్ల బళ్ళ పందాలు జరుగుతాయి. ఇవన్నీ సంక్రాంతి పండుగకు శోభ చేకూర్చే విషయాలు. రైతులు చెమటోడ్చి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో సంక్రాంతి పండుగ వస్తుంది. రైతుల పండుగగా సంక్రాంతిని అభివర్ణిస్తారు.

హిందువుల పండుగలలో సంక్రాంతి మాత్రమే సౌరగమనాన్ని అనుసరించి వస్తుంది. గ్రెగోరియను కాలెండరు కూడా సౌరమానాన్ని అనుసరిస్తుంది కనుక సంక్రాంతి ప్రతీ సంవత్సరం ఒకే తేదీన వస్తుంది. మిగిలిన పండుగలన్నీ భారతీయ సాంప్రదాయం ప్రకారం చాంద్రమానాన్ని అనుసరించి చేస్తారు.

పవిత్రమైన ఉత్తరాయణ పుణ్యకాలంలో మరణించినవారు స్వర్గానికి వెళ్తారని హిందువుల నమ్మకం. సంక్రాంతితో ఉత్తరాయణం మొదలవుతుంది. భారతంలో స్వచ్ఛంద మరణం కలిగిన భీష్మాచార్యుడు సంక్రాంతి పర్వదినం వరకూ ఆగి, ఉత్తరాయణంలో రథసప్తమి (మాఘశుద్ధ సప్తమి) నాడు ప్రారంభించి, రోజునకు ఒక్కొక్క ప్రాణం చొప్పున వదులుతూ, చివరకు భీష్మ ఏకాదశి మాఘ శుద్ధ ఏకాదశి నాడు ఐదవ ప్రాణాన్ని వదిలి, తనువు చాలించాడు. ఆదిశంకరాచార్యుడు ఈరోజునే సన్యాసం తీసుకున్నాడు. పుష్యమాసములో వైష్ణవ భక్తులు ధనుర్మాస వ్రతాన్ని ఆచరించి సంక్రాంతి పండుగ రోజున గోదా కల్యాణం జరిపి తమ వ్రతాన్ని పరిసమాప్తం చేసి తరిస్తారు. ●



# ఇలవేల్పును ఇంట ఆరాధించాలి!

**ఏడుకొండలవాడు ఏడేడులోకాలఱేడు!**
**జగన్మోహనుడు! జగదానందకారకుడు!**
**జగన్మోహనాకార చతరుడవు పురుషోత్తముడవు**
**వెగటు నా సోదంబు ఇది నీవెలితో నా వెలితో**
**ఎన్నిమారులు సేవించినా కన్నులూ తనియవు!**
**విన్న నీ కథామృతమున వీనులు తనియవు!**
**సన్నిధిని మిమ్ము నుతియించి సరుసజిఃహ్వాయు తనియదు!**
**విన్న కన్నది కాదు ఇది నా వెలితో నీ వెలితో**
**కడిగి నీ ప్రసాదమే కొని కాయమూ తనియదు!**
**బడి ప్రదిక్షిణములు సేసి పాదములివి తనియవు!**
**నుడివి సాష్టాంగము జేసి నుదురునూ తనియదు**
**వలెవువనమిది కలిగెనిది ఇది నా వెలితో నీ వెలితో!**
**చెలగి నినునే పూజించి చేతులార తనియవు!**
**చెలవు సింగారంబు తలచి చిత్తమూ తనియదు!**
**అలరి శ్రీవేంకటగిరీశ్వర ఆత్మనను మోహింప జేసితి**
**వెలయు నిన్నియు దేరమును నీ వెలితో నా వెలితో॥**

– మా ఏలికి వేంకటాచల ప్రభువును ఆపాద మస్తకమునే అలౌకికానందముతో, ఆర్ద్రముతో, అత్యంతంగా పొంగే అంతరాత్మ ఆనందంతో మమేకమై, జగదేశ సౌందర్యుడూ, జగదానందుణ్ణి అచ్చ తెలుగుతో, అనన్య భక్తితో కొలుచుట అన్నమయ్యకే సాధ్యమయింది. ఆ పరంధాముని అన్యముగా చూడలేదు. తనవానిగనే, తన తనవున నణువణువున ఉన్నట్లుగానే, చెన్నుగ, చనువుగ, మమేకమైన ఏకత్వభావంతోనే 'నీ' యని ఏకవచన వచస్సుతో కొలిచిన విధం అన్నమయ అన్ని కీర్తనలలోనూ భావించి అలాగనే కొలిచారు. ఆ అఖండ భానుమండల తేజుణ్ణి అఖిలాండకోటి బ్రహ్మాండ కోటి సౌందర్యనిలయునిగ, సౌజన్య శిఖరునిగ కొలుస్తూ, జగన్మోహనాకర చతురునిగ, సౌందర్య ప్రభాసునిగ, శిరస్థ కిరీటము నుండీ పాదయుగళము వరకూగల ఆయన అణువణు శరీర సౌందర్యమును వర్ణించిన వచోయశస్సు గుణీకరణ చేసిన తరువాత నాకేఁవియు వర్ణించనవకాశం లేకుండ చేసిన అన్నమయ్య కలగళముకు గర్వింతునా, గర్హింతునా? (ఆయన తెలుగు పదములందరికీ అర్థము కావు, అసోదము అంటే శిరస్సు నుంచీ పాదము వరకూ– ఆపాదమస్తకము కన్నా మించిన పదం– 'తనియవు' అంటే తృప్తి కలుగవు. 'కడగి' అనగా యత్నించి– బడి అంటే క్రమము – వెడగుతనం అంటే అమాయక (వెర్రి)తనం – చెలువు అంటే అందాతిశయనుడైన పురుషుడు– ఇక్కడ వెలయ అంటే ప్రకాశించు, ప్రభవించు అని అనుకోవచ్చు

– నా అంతరాత్మలో నీవు చొరబడి, మోహింపచేసిన ఆ తన్మయత్నం నాలోనే ఉండిపోనీ! అంటాడు భక్తినంతటినీ తానే జుర్రుకుని తనకు – అంటే నాకేఁ వీయగల నీయలేదని ఎవరికి చెప్పగలను! ఎలా చెప్పగలను. నాకే చెప్పుకుంటున్నాను. పద్మావతీ సమేత శ్రీనివాసుణ్ణి నాలోనే నిలుపుకుంటాను.

## నా కులదైవం శ్రీరాముడు

సీతమ్మ మాయమ్మ శ్రీరాముడు మాకు తండ్రి! –యని అందరూ అంటారు. 'రామాయణం' వ్రాసిన వాల్మీకిని కోకిల అన్నారు. కోకిలలాగే మధురంగా గానం చేసేట్టు ఆయన శ్లోకాలను తీర్చిదిద్దారు. రామాయణంలో ఉన్నన్ని ఉపమానాలు, ఉపాఖ్యానాలు, అర్థాలంకారాలు, శబ్దాలంకారాలు కవిత్వపరంగా, అంత్వరాత్మ పరంగా, ఆత్మకాలుష్యాన్ని తుడిచిపెట్టేట్టుగా, మంత్రరత్నంగా, నీతియుక్తంగా, పాలనా పరంగా, ఆలనాపరంగా, ఆంతర్యామి సంతుష్టపరంగా, ఒకే మాట, ఒకే భార్య, ఒకే బాణం, సమస్త జీవరాశుల్నీ ఒకే దృష్టితో చూడబడిని దృష్టాంతరపరంగా తీర్చిదిద్దబడిన, కోకిల కుహుకుహూ గానయుక్తం రామాయణం. ఆ శ్రీరాముడు మా కులదైవం. ఆ శ్రీరాముని పునర్వసు నక్షత్రం నా నక్షత్రం. నేను పునర్వసు నక్షత్రంలో పుట్టిన కారణంగా (మా స్వగ్రామం వరిధనంలోని మా మండువా లోగిలి సింహద్వార ముంగిట కుడి ప్రక్కన శ్రీరామాలయ్యాన్ని నిర్మించారు. ఈమధ్యనే ఆలయ పునర్నిర్మాణం జరిగింది.) ఆ రామచంద్రుణ్ని మనసారా స్తుతిద్దామంటే

**జుట్టెదమీ కథామృతమ్ జుట్టెద మీ పదపంకజతోయమున్– నే**
**జుట్టెద రామనామమును జొచ్చిలుచున్న సుధారసంబు – నే**
**జుట్టెద జుట్టు జుట్టున రుచుల్ గనువార పదంబు గూర్చవే**
**తఱులతోడి పొత్తిడక దాశరథీ కరుణాపయోనిధీ**

– ఓ దాశరథీ, కరుణాపయోనిధీ! అమృతపాయమైన కథామృతమున అమితానందముతో జుట్టుతాను. మీ పాదయుగళాన్ని కడిగిన నీటిని ఆనందంగా సేవిస్తాను. నన్ను దుర్నీతి పరులతో పొత్తు కూడనట్టుగా నీ నామామృత సుధారసాన్ని ఆస్వాదించిన కొద్దీ, మహదానందన్ని పొందే పరమభక్తుల పొందు లభించేటట్టు ఆనందింపచేయవయ్యా అన్నాడు కంచెర్ల గోపన్న.

ఆ గోపన్న రామదాసు కన్నా, ఇంకేమంత గొప్పగా స్తుతించగలనయ్యా? ఆ గోపన్న మా ఆరువేలే నియోగబ్రాహ్మణుడే! ఆయనకే నీ స్తుతి కీర్తి దక్కినా, నాకూ అటువంటి భక్తునిగా చూస్తూ కరుణ జూపుము రామా!

**యశ్చరామం నపశేత్తు– యంచ రామోనపశ్యతి**
**నింది తస్స వసేల్లోకే – స్వాత్మేంనం విగర్హతే!**

–శ్రీరామచంద్రా! శ్రీరామచంద్ర ప్రభువును ఎవరు చూడరో అతడు నింద్యుడు, ఎవర్ను శ్రీరామచంద్రుడు చూడడో (కరుణించడో) అతని ఆత్మ అతణ్ణి అసహ్యించుకుంటుంది! కావున శ్రీరామా! నేనూ, నా కుటుంబం, ప్రముఖాంధ్ర, ప్రముఖాంధ్ర పాఠక కుటుంబములు నిను శ్రీరామ జయరామ! జయజయరామా! అని సతతమూ స్తుతిస్థామయా! మమ్ములను భక్తులలోనే చేర్చుకో! ●





# శ్రీవిజయదుర్గా పీఠాధిపతి, వెదురుపాక వారి ఆశీస్సులు!

అమృతధారలు కురిపించే ప్రేమ ఆయనలోనే ఉంది. ఆయన దర్శనం, ఆనందాబ్దిలో మునకలు వేయిస్తుంది. ఇహ భాషణమో భూషణం. చీకుచింతలన్నీ పరిమారి చిన్మయానందంతో మనసు పరవశిస్తుంది. 'బావా' అంటే చాలు బాధలన్నీ పటాపంచలవుతాయ్. ఆయన అనుగ్రహం ఉంటేగానీ ఆయన్ను దర్శించలేం. అందుకనేమో ఆంగ్ల అక్షఉాలు ఎరుంగని వారి 'అమ్మమ్మ' ఆయన పుట్టగానే 'గాడ్' అన్నది. నేనూ ఆయన్ను 'గాడ్'గానే కాదు 'గార్డియన్'గా కూడా సంభావిస్తాను. రక్షకుడు సంరక్షకుడు కదా.

ఆయన ఆశీస్సులు చదువుతుంటూ మీరే స్పందిస్తారు :

"ప్రముఖ ఆంధ్ర" అంటే తెలుగువారి గొప్పతనాన్ని తెలుగువారిలోని గొప్ప వారిని గురించి ప్రపంచము నాలుగుమూలల చాటిచెప్పిన చెపుతున్న చెప్పపోతున్న పత్రిక. తన పత్రిక సంపాదకత్వ తపస్సుని ఈ పత్రిక కోసం ధారపోసి నిరంతరము తెలుగువారిలోని గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెపుతున్న నిత్యకృషీవలుడు మా బావ గోటేటి ఆంధ్రదేశంలోని రైతులు 4 సంవత్సరములుగా అనేక తుఫా నులు, వరదలు ఇతర ప్రకృతిపరమైన విపత్తులలో సర్వస్వము కోల్పోతున్నారు. అయినా తిరిగి ప్రజలకు తిండిగింజలు పండించగలందులకు అప్పులు మీద అప్పులు చేస్తూ ప్రభుత్వము ఊరిస్తూ ఇస్తామంటున్న సబ్సిడీ ఇవ్వక తిప్పుతున్నా తిరిగి వ్యవసాయం చేస్తున్న రైతుస్థితే మా బావ శ్రీ గోటేటి రామారావుది. తన పత్రిక గురించి కాక తెలుగు యొక్క తెలుగువారి యొక్క తెలుగు ప్రముఖుల యొక్క జీవితాలను గొప్పతనాన్ని ప్రపంచదేశాలలోని వారికి ప్రవాస ఆంధ్రులకు చెప్పటానికి తన జీవితాన్ని అంకితము చేసి త్యాగము చేస్తున్న మా బావ కాక మరెవ్వరు ప్రముఖ ఆంధ్రులు?

అట్టి మా బావ నాటిన ప్రముఖ ఆంధ్ర అను విత్తనము అనేక ఒడిదిడుకులు ఎదుర్కొని లంగా ఓణీల వయస్సుని అధిగమించి రెండవ దశాబ్దములోనికి అంటే కన్నెపిల్ల వయసు దాటి పట్టుచీర సింగారించు ఆంధ్రవనిత స్థాయికి 20వ సంవత్సరములోనికి అడుగిడుచున్న సందర్భముగా శ్రీ గోటేటి శ్రీరామారావు గార్కి, తన ఆఖరు పేజీ ద్వారా తండ్రిగారి పత్రికారచన ఒరవడిని నిలుపుతున్న మా మేనల్లుడు జే.వి. రావుకి ఆ విజయదుర్గాదేవి అఖండ ఆశీస్సులు, చిరాయువు ప్రసాదించి ఒడిదిడుకులన్ని అధిగమించు శక్తి ప్రసాదించగలందులకు కోరి ప్రత్యేకముగా ప్రార్థిస్తున్నాను.

ఇట్లు

**గాడ్**

శ్రీ విజయదుర్గా పీఠాధిపతి, వెదురుపాక


*We Provide your comfortable Stay and Tasty Food Hospitality*

b-d

**Bhimas Deluxe Hotel**

**(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)**

**34-38, G.Car Street (Near Railway Station),**
**TIRUPATI - 517 501 (A.P.)**
**Phone : 0877-2225521, 6669199, Fax : 2225471**
**Website : www.bhimasdeluxehotels.com**
**E-mail : bhimasdeluxe@rediffmail.com**

# మీరు భావి నాయకులు కావాలి!

# దాస్యభావకులను పారద్రోలాలి

## హెచ్చరికో హెచ్చరిక! మీరందరూ మగసిరి గల నాయకులు కావాలి!




ఆది శంకర భగవత్పాదులు కాలూనాలి!
రామానుజుడూ, మధ్వాచార్యులు తిరిగి జన్మించి దైవభక్తీ తపన కల్గించాలి!
ముళ్ళ పొదలతో ఉన్నభూమి నందనవనం కావాలి!
మరల ఒక మహాత్ముడు మనదేశంలో పుట్టాలి!
ఒక గౌతమ బుద్ధుడు నా గడపలో కాలుపెట్టాలి!
రాళ్ళూరప్పలుతో ఉన్న వాకిట ముంగిట రతనమణులతో రంగవల్లులు దిద్దాలి!
రొయ్యలూ, చేపలతో నిండిని చెరువుల్లో తియ్యటి జలములు నిండాలి!
ఆకాశ హార్మ్యాలను చుంబించే అంతస్థుల భవనాలు నిర్మిస్తూ, పాతాళం వరకు వేస్తున్న పునాదులకు స్వస్తి చెప్పాలి!
నిలువనీడ, తినగ తిండీ, కట్టుకునే గుడ్డలేనివాణ్ణి ఆదుకునే ప్రభుత రావాలి!
మరుగునపడ్డ మంచితనమును మళ్లీ నేను దర్శించాలి!
మరచిన మానవత్వం మళ్ళీ మొలకలు వేయాలి!
పంటపొలాలందు అంతస్థుల భవనాలు నిర్మించి, గాలీ, నీరూ చొరబాటుకాని, కట్టడాలు కట్టేవారిని అరికట్టాలి!
పదిపన్నెండుమందు సంతానం కలిగి ఉన్నప్పుడే 47 కోట్లమంది జనాభాగల దేశం, ఒకరూ లేదా ఇద్దరు సంతానం కంటున్న యీరోజుల్లో 150 కోట్ల జనాభా ఉందనడంలో మతలబు ఏంవిటి?
హిందుమతాభిమానులను 'కాషాయం' అనే మాటలతో గేళిచేసే విధానం పోవాలి!
వర్ణధర్మాలుగా ఉన్నవారిని కులాల క్రింద పరిగణించే విధానం పరిమార్చాలి.
విభజించి పాలించు అనే తెల్లదొరల విధానాన్ని ప్రోత్సహిస్తున్నవారిని నిరోధించాలి.
దళితులూ, అగ్రకులజులూ అంటూ బేధాలు సృష్టిస్తున్నవారిని సమసమాజ హితైషులుగా తీర్చిదిద్దాలి!
అన్నిటి కన్నా ప్రధానం దాస్యభావాన్ని విడనాడాలి! నాయక లక్షణాలు కలిగి ఉండాలి.
క్రొత్తతరం నాయకులు రావాలి! వారికి ధైర్యస్థైర్యాలు కలుగాలంటే– ఏ వల్లబాయి పటేలో, నేతాజీ సుభాష్‌చంద్రబోసో తిరిగి పుట్టాలి!
ఇవన్నీ పోవాలంటే వారసత్వపు రాజకీయాలకు స్వస్తివచనం పలుకాలి!
**2014** సంవత్సరం 'జయ'నామ సంవత్సరం నేటి కుటిల, పదవీ వ్యామోహ, అవినీతి దాహపరులను తరిమేస్తుందా? చూడాలి.
గుడ్డి దద్దమ్మలు కాకండి. చదువుకున్నమీరు కొంచెమైనా జ్ఞానంతో పనిచేయండి!
బంగరు దేశభవిష్యత్తుకు భంగం కల్గిస్తూ మీరు వెర్రివెంగళప్పలు గాకండి! గుడులు, గోపురాలు కట్టి పూజలందుకునే అర్హతగల నాయకమ్మణులు లేరని గ్రహించండి.
సినీమా తారలకూ, రాజకీయ నాయకులకు గుడులు కట్టి మీరు బ్రతికుండగనే మీకూ ఒక గోరీ నేర్పాటు చేసుకోండి!
ఒక మహాత్ముడు, ఒక పటేల్, ఒక నేతాజీబోసు ఓ టంగుటూరి, ఓ జయప్రకాష్ నారాయణ వచ్చి చరిత్ర తిప్పేదాకా వేచి ఉండండి.

## శ్రీ పదార్చన

– యస్. మునిసుందరం, తిరుపతి

గోవిందా! హరిగోవిందా!
గోవిందా! హరిగోవిందా!
మంగ ఎదలో దాగిన స్వామీ
మందుడ నను కావగ రావా!
పిలిచిపిలిచి నేనలసితిరా
ఇసుమంతయు దయ లేదేమిరా..
కొండలరాయా! గుండెలు పరచితి
వంతలకొలిమి ఇంకెన్నినాళ్ళురా?
కొండలెక్కగ లేను, చెంత చేరలేను
నీ చరణ కమలములే చాలుచాలని
మొకరిల్లి నీ మొక్కు చెల్లించితిని
ప్రేమసాగరా! నను పలుకరించరాదా..
కొంపలార్పినవాళ్ళు కొండంతకలిమితో
కులుకుచున్నారే ఇట న్యాయమా స్వామీ
నందక ధారీ! దండించగ రావా
ధరణి దుఃఖమును ఆర్పగలేవా?



## పారిస్‌లోని ఈఫిల్ టవర్ దగ్గర శ్రీమద్భాగవత ప్రథమ స్కందము

పారిస్‌లోని ఈఫిల్ టవర్ సమీపమున గల ఒక పురాతన భవనంలో మహా భాగవతము ప్రథమస్కందము శిలాఫలకముపై రచింపబడి ఉన్నది. ఇది ఆ దేశములో క్రైస్తవ మతం రాకముందున్నది. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది పర్యాటకులు ఈఫిల్ టవర్ వద్ద కొన్ని గంటలు గడిపి వస్తారు. మన దేశము నుండి కూడా అనేకమంది అక్కడికి విహారయాత్రకు వెళ్తారు. ఫ్రాన్స్ ప్రభుత్వం దానిని పర్యాటకులకు చూపడానికి ఇష్టపడదు. ప్రపంచవ్యాప్తముగా ఒకప్పుడు మన సనాతన ధర్మము ప్రపంచవ్యాప్తిగా ఉన్నదనడానికి ఇది నిదర్శనము. కలి ప్రభావము వలన అక్కడ మన సనాతన ధర్మము నశించి మ్లేచ్ఛ ధర్మము వ్యాపించినది. అయినప్పటికీ ప్రపంచ వ్యాప్తముగా అక్కడక్కడా లభించే మన సనాతన ధర్మ చిహ్నాలకిది ప్రతీక.

*Compliments from*
**Sri Krishna Bhat**
*When you come to Holy Pilgrimage Centre Tirupati & Tirumala*
**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
**WOODSIDE**
Ring Road, Tirumala. Ph : 517504
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464

# లేఖలు

మలేషియా, 7-12-2013

**సంపాదకులు శ్రీ గోటేటి శ్రీరామారావు గార్కి వందనములు,**

మీయొక్క పత్రిక ప్రతీ నెల తప్పకుండా పంపిస్తూ ఉన్నందులకు మిక్కిలి కృతజ్ఞతలు. ఇదేవిధంగా ప్రతీ నెల పంపిస్తూ ఉండాలని కోరుచున్నాను. మీయొక్క రచనలు, సంపాదకీయము చాలా బాగున్నవి. ఏడుకొండలవాని గూర్చి మీరు వ్రాస్తున్న చరిత్ర చాలా బాగున్నది. పూర్వం ఏడుకొండలలో ఉన్న చరిత్ర యిప్పుడు ఉన్న చరిత్ర వివరంగా తెలియజేస్తున్నందుకు చాలా విషయాలు తెలుసు కోగలుగుతున్నాము.

నాయొక్క జీవిత చరిత్ర యింతకుముందు మీరు తెలిపినందుకు కృతజ్ఞతలు. కొన్ని విషయాలు తెలుపలేకపోయాను, నాయొక్క ఆధ్యాత్మిక గాథ తెలుపలేకపోయాను. 2005లో నేను ఆధ్యాత్మిక గురువులు, శ్రీల ప్రభుపాదుల వారి శిష్యులు శ్రీల జయపతాకస్వామి వద్ద నేను, నా భార్య దీక్ష తీసి, 2006లో బ్రహ్మణదీక్ష అందుకున్నాము. ప్రస్తుతము, గాయత్రి మంత్రము చేస్తూ ఉన్నాము. కాబట్టి ఆధ్యాత్మిక జీవితంలో నేను చేయవలసిన, ఏమైనా ఉన్నవా? తెలుపవలెను. నా ఆరోగ్యము బాగులేనందువలన ఎక్కువగా వ్రాయలేకపోతున్నాను. యింతటితో ఈ జాబును ముగించుకుంటున్నాను.

వందనములు, ఇట్లు, మీ శ్రేయోభిలాషిని

**అల్లు సుబ్రహ్మణ్యం**

**మాన్యశ్రీ గోటేటి శ్రీరామారావు గారికి ప్రణామములు.**



విశ్వవ్యాప్తంగా లక్షలాది హృదయాలను పులకింప జేస్తూ... పలుకరిస్తున్న "ప్రముఖాంధ్ర" మరెన్నో దశాబ్దాలు ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక దొంతరలతో జన హృదయ స్పందనను మేలుకొలుపుతుండాలని మనసారా వేడుకొనుచున్నాను.

'ప్రముఖాంధ్ర' పత్రికను రెండు దశాబ్దాలు పోషించడమంటే అది ఒక్క శ్రీ గోటేటి శ్రీరామారావు గారికి మాత్రమే సాధ్యమనుట నగ్నసత్యము. శ్రద్ధాభక్తులతో ఎంతో శ్రమకోర్చి కష్టాలను ఇష్టాలుగా చేసుకొని నేత్రరమణీయంగా, ఆద్యంతము ప్రముఖ రచనా సౌరభాల గుభాళింపులతో వెలుగొందుచూ మా 'దరి' చేరుతున్న 'ప్రముఖాంధ్ర' మరెన్నో జన్మదిన వేడుకలను దిగ్విజయముగా జరుపుకోవాలన్నదే మా ఆకాంక్ష.

భగవంతుడు పూర్ణ ఆశీస్సులతో శ్రీ గోటేటివారికి సంపూర్ణ శక్తి, సామర్థ్యాలు అనుగ్రహించాలని, 'ప్రముఖాంధ్ర' ప్రముఖ పత్రికగా వెలుగొందాలని త్రికరణశుద్ధిగా ప్రార్థిస్తూన్న..,.

గుంటూరు — మీ శ్రేయోభిలాషి

15-11-2013 — **ఆర్.ఎస్.హరనాథబాబు**

**మా** పిల్లల్ని చూస్తే–ఒకింత గర్వం కలుగుతూంది–వాళ్లు తల్లి ఋణం తీర్చుకుంటున్నారు – దశాబ్దం కాలం గడిచినా ఇంకా తల్లి స్మరణే చేస్తున్నారు. ఎనిమిది పదులు దాటిన తండ్రినైన నన్ను బాగోగులు కంటున్నారు – నేనే దురదృష్టవంతుణ్ణి – పదేళ్లు నిండకుండానే తల్లి పోయింది – ఇరవై ఏండ్లకు తండ్రి పోయాడు! ఎవరి ఋణమూ తీర్చుకోలేదన్న బాధ నన్ను నిలువునా దహించివేస్తూంది! భార్యనైనా నిలుపుకోలేకపోయాను. ఎవరి నెన్నడు విడదీసిన ఎడబాటు పాపమో!

ఎడారిలో మొక్కలు నిలవవన్నట్లు ఎదలో ఆనందం నిలుచుటలేదు. మనిషి యొక్క విలువ – మనిషి మరణించిన తరువాతనే ఎరుకయవుతుంది. ఏటికీ జీవితమని – కాటికి కెదురు చూస్తూన్న దృష్టికి – ఓ అమ్మ దొరికింది. ఆ అమ్మ–ఎవరనుకుంటున్నారు? తెలుగుతల్లి వరమొసగిన 'ప్రముఖాంధ్ర' నా అమ్మ.

ఆమ్మ ఒడి నాకు ఆత్మవిశ్వాసం పెంచింది.

ఇరవై వసంతాలుగా, ఒక ఇరుసు చక్రమూ లేని నా బండిని పాఠకుల ప్రేమ, వాత్సల్యములొసగి నడిపిస్తున్నారు.

దీనికంతటికీ కారణం ఋషివర్యులవంటి మునులు. కంచి పరమాచార్య శృంగేరీ జగద్గురువులు, పుష్పగిరి పీఠాధిపతులు, జిల్లెలమూడి అమ్మ, ఆ అమ్మలాటి కమ్మని ప్రేమగల **వెదురుపాక గాడ్,** శ్రీ శుకబ్రహ్మాశ్రమ పీఠాధీశులు శ్రీశ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి – ఈ ముగ్గుర ముగురమ్మల మూలపుటమ్మలు విశ్వయోగి విశ్వంజీ, సద్గురువులూ శివాంశ సంభూతులైన శ్రీశ్రీ కందుకూరి శివానందమూర్తి మహోదయులు, హంపీ శంకరాచార్యులు. మహర్షి యద్దనపూడి అయ్యన్నపంతులు, బ్రహ్మీభూతులు శ్రీశ్రీ బషీర్‌బాబా, శ్రీశ్రీ విసిరి స్వామి (రామ్‌సూరత్ కుమార్)–ఎందరో అవధూతలు, మహాభాగులు, కేశవ స్వరూపులైన యిష్టదేవదూతలందరూ స్వప్రజ్ఞ లేనివాణ్ని స్థితప్రజ్ఞులు సదా ఆశీర్వదించె అర్హత కల్పించారు. వాణి అనుగ్రహంతో కలం, వేంకటేశ్వరుని అనుగ్రహంతో బలం నడుస్తూంది

**– గోటేటి శ్రీనివాసరావు**


*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"**



ధర రూ. 200/- మాత్రమే

**ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణాలు** Fengshui Lucky Coins



ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణం సాధారణ నాణం వలె గుండ్రంగా వలయాకారంలో ఉండి మధ్యలో రంధ్రంతో ఉంటుంది. మధ్య రంధ్రం భూశక్తిని, నాణం యొక్క వలయం స్వర్గశక్తిని సూచిస్తుండగా ఆ నాణానికి కట్టబడియున్న ఎర్రరిబ్బన్ మానవశక్తిని సూచిస్తుంది. అంటే మానవ, స్వర్గ మరియు భూ శక్తులను ఐక్యం చేసి ఆ రెండు ప్రాంతాలందుగల సంపదను ఆకర్షించే అయస్కాంతంగా పనిచేస్తుంది ఫెంగ్‌షూయ్ అదృష్ట నాణాలు. ఈ నాణాలను బిల్‌బుక్, ఆర్డర్ బుక్, బ్యాంక్ పాస్‌బుక్, లాకర్, బీర్వా, గల్లాపెట్టె, కంప్యూటర్, బ్రీఫ్‌కేస్ మొదలైనవాటిల్లో ఉంచితే ఇక ఆ పెట్టిన చోట మనీ రొటేషన్ బాగుంటుంది అంటే ధనానికి కొరతే ఉండదు. మనీపర్సు, సూట్‌కేస్‌లో పెట్టుకుని మీతోపాటు నిరంతరం ఉంచుకుంటే ఎల్లవేళలా విజయం మీదే!

మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

**భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం**
Since 1975
**Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam**
Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
*T&C Apply
**Ph. : 044-24837505, 09840259871**
Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra

# మాతృ భాషాభిమానం కడలిలో కెరటాల్లా ఉవ్వెత్తున ఎగసిపోవాలి!

తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు పాశ్చాత్య సెగ పొగను చూపిపోతుంటే భాషాభిమాన మనసులు వేదన పంచుకుంటున్నాయి.

అమ్మజోల పాట నుండి, శ్రీనాథుని కవిత్వం వరకు మరచిపోయిన, మరలిపోయిన ప్రతిభా సాంస్కృతిక వైభవాన్ని తిరిగి తెచ్చుకోవాలన్న తహతహతో ప్రతి తెలుగు గుండె తపించాలి. ప్రపంచీకరణ ప్రభావంతో పెరిగిన నాగరికత తెరలు, పొరలు చీల్చేందుకు తెలుగుని తిరిగి సమాయత్తం చేయాలి.

పాశ్చ్యాత్య నాగరికతలో మానవ సంబంధాలకు విలువ లేదని, మనుషుల మధ్య అనుబంధాన్ని పెంచే తెలుగును ఏమాత్రం విస్మరించరాదనే విచక్షణ అనుక్షణం ప్రతి మనసులో నిలిచి ఉండాలి.

ప్రతి ఆడపిల్లని 'అమ్మా' – అని సంబోధించే తెలుగు సంస్కారానికి తెలుగు మనసులు తపించాలని, అప్పో సప్పో చేసి... తమ పిల్లల్ని ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తే... అమెరికాకో, ఇంగ్లాండుకో తక్షణమే విమానంలో ఎగిరిపోయి డాలర్లు, యూరోలను తిరుగు ప్రయాణంలో మోసుకువస్తారని భావన కలిగి భాషాభిమానం ఇనుమడించింది. ఏ దేశమేగినా... మాతృభాషని మరువమని లోలోన సాగిన వేల ప్రతిజ్ఞల మౌనధ్వని ప్రతి కార్యక్రమంలోనూ పరిమళంలా వ్యాప్తించాలి. సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే తెలుగు చరిత్రను, రోజుకొక గంటైనా తమ బిడ్డలతో చదివించాలనే ఆశ, ఆశయం అమ్మానాన్నల్లో కనిపించాలి.

ఇప్పటి తెలుగు వైభవాన్ని పెద్దలంతా వివరిస్తుంటే, విద్యార్థుల ముఖాల్లో ఆనందం అంతా ఇంతా కాదు, ఎంతో ఆసక్తిగా, ఆశ్చర్యంగా గమనిస్తున్నారు. జానపద కళాకారులతో కలిసి చిందులేస్తున్నారు. నిన్నా మొన్నటి వరకూ ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడించేస్తామంటూ తెగ గొప్పలు పోయిన ప్రయివేటు స్కూళ్ళలో మార్పు రావాలి. బుడి బుడి అడుగుల తెలుగుతల్లులు రాణిరుద్రమలు, ప్రతాపరుద్రులు, శ్రీకృష్ణదేవరాయలు, అష్టదిగ్గజాలను గూర్చి పిల్లలకు చెప్పాలి.

పొద్దు పొడవక ముందే బండెడు పుస్తకాలతో బడికి పోయి, మార్కులు ర్యాంకుల పోరాటంలో అలసి, సొలసి రాత్రికి ఇంటికి చేరిన బిడ్డకు తెలుగు కథలు ఎవరు చెబుతారు? చెప్పినా ఊ కొట్టటానికి శక్తి ఏది? కథలు వింటూ ఊహాలోకంలో విహరించే పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుందని విద్యావేత్తలు పదే పదే చెప్పాలి. అమ్మానాన్నలు పట్టించుకోవటం లేదని సాహితీవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కథలపై ఆసక్తి లేకపోవటంతో పఠనాసక్తి తగ్గుతోందని బాధపడ్డవారున్నారు. ఇలా భిన్నరీతుల తెలుగువారు ఏకమై, తల్లి భాషకై తపిస్తే తెలుగు తరిస్తుంది... తెలుగు నేల పులకరిస్తుంది. పాఠశాలలో తెలుగు తరగతులు తరుగుతున్నాయి. తెలుగు పాఠశాలలు మూతబడుతున్నాయ్. ఈ ప్రమాదానికి తల్లిదండ్రులే కారణం!

## భారతీయ వివాహం కామబద్ధం కాదు అందు ఆదర్శమైన గృహ జీవితం ఉన్నది

బ్రహ్మముడి వేయుచున్నప్పుడీ మంత్రం చదువుతారు!

**"ధ్రువంతే రాజా వరుణో ధ్రువం తేజోబృహస్పతిః**
**ధ్రువంత ఇంద్రశ్చాగ్నిశ్చరాష్ట్రం ధాయాతాం ధ్రువం॥"**

దాంపత్య సామ్రాజ్యమును ధరించునట్టి మీకు రాజగు వరుణుడు ఆశీర్వదిస్తారు. దేవుడగు బృహస్పతి, ఇంద్రుడు అగ్ని స్థిరత్వమును కలుగజేస్తారుగాక! తరువాత మంత్రములో **"గృహపత్నీ యథాసోవశినీ త్వం విద దం అవదాసి"** ఇంటి యజమానురాలవుగా సర్వమునకు పెత్తనము వహించి తీర్చిదిద్దుకొందువుగాన యింటికి రమ్ము అని వరుడు వధువు చేయి పట్టుకొనుట సాంప్రదాయం.

**పాణిగ్రహణము:**

పాణిగ్రహణమప్పుడు **"గృహ్ణామి తేసుప్రజాస్త్వాయ హస్తం, మయాపత్యా జగదష్టిర్యథాసహ** పెద్దలు యెట్లు ఆచరించిరో అట్లే నేనున్నూ మంచి సంతతి కొరకు నీ హస్తమును గ్రహించుచున్నాను.

**"ముర్ధ్వాన్వాన్ యత్ర సౌభద్రః పూర్వేదేవేభ్య ఆవదు సరస్వది ప్రేదరిమమ సుభగే వాజీనీపతి"**

మన పూర్వులగు సుభ్రువులు శిరోధార్యమగు శీలముతో ఎట్లు వెలుగొందిరో అట్లు వెలుగొందునట్లు ఈమెను సరస్వతి లోకములోని జీవులకు అగ్రగణ్యగా నిన్ను చేయుగాక! అని వరుడు ఆశీర్వదిస్తాడు.

**తష్టా జాయమజనయ త్తవష్టా నైత్వాత పతిం, త్వష్టా**
**సహస్రమాయూగ్ంషి దీర్ఘమాయః వృణోతువాం**

బ్రహ్మ వధువును నాకు భార్యగా సృష్టించెను. నను ఈ కన్యకు భర్తగా సృష్టించెను. ఆ బ్రహ్మదేవుడు మాయిద్దరికీ సకలసంపదల నిచ్చి చిరాయుష్యమును కలిగించుగాక. ఇదంతా యెక్కడ ఎవరికి అవగాహనమయ్యేట్లు చెబుతారు!

*If you want Comfortable Stay - Stay at*

badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114



## తెలుగు భాష చాలా గొప్పదన్న రష్యను యువతి

### అన్నా పొనొమరోవా, మాస్కో

తెలుగు భాష ఔన్నత్యం ఎంతో గొప్పది. నేను మీ అంత అనర్గళంగా మాట్లాడలేను. కానీ రాయగలను. నిజం చెప్పాలంటే తెలుగు భాషే నాకు జీవనభృతి కల్పించింది. 1979లో నేను ప్రొగ్రెసివ్ పబ్లికేషన్స్‌లో పనిచేసేదాన్ని. తెలుగులో అనువాదం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో 1987లో చెన్నైలో తెలుగు నేర్చుకున్నాను. నాకు తెలుగు నేర్పిన గోపాలకృష్ణమూర్తి గారిని మళ్లీ చూశాను. ప్రపంచం నలు మూలలా తెలుగు భాషను అభివృద్ధి చేయటానికి భాషాభిమానులు పడుతున్న తపన చూస్తున్నాను. ఇండియాకు రావటం నాకు ఎంతో ఆనందంగా ఉంది. (ఇండియా అనకు తల్లీ, ఇది హిందూ దేశం).





# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



84

## పద్నాలుగవ అధ్యాయము - క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము

**4. సర్వయోనిషు కౌన్తేయ! మూర్తయస్సమ్భవన్తియాః**
**తాసా బ్రహ్మ మమద్యోని రహం బీజప్రదః పితా.**

**వ్యాఖ్య:-** మునుపటి శ్లోకమునవలెనే ఈ శ్లోకమున గూడ ప్రపంచమునగల సమస్త ప్రాణులు భగవత్స్వరూపులేయని స్పష్టీకరించబడినది. వారికి ప్రకృతియే తల్లి, పరమాత్మయే తండ్రి.

**5. సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతి సమ్భవాః**
**నిబధ్నన్తి మహాబాహో! దేహే దేహినమవ్యయమ్.**

**వ్యాఖ్య:-** సత్త్వరజస్తమో గుణములు మూడును ప్రకృతివలన కలిగినవి. అవి ఆత్మకు లేవు. ఆత్మ నిర్గుణుడు. గుణాతీతుడు. అయినను, జీవుడు తన యథార్థ స్వరూపమగు ఆత్మను విస్మరించి, తాను సత్త్వాదిగుణయుతుడని భావించి ఆ గుణములతో తాదాత్మ్యమునొందుచు దేహమునందు, సంసారమునందు బంధితుడగుచున్నాడు. ఆ మూడు గుణములలో ఏ ఒక్క గుణమున్నప్పటికిని జీవు డింకను ప్రకృతి (మాయ) యందే యున్నాడనియు, మాయాతీతుడగు ఆత్మ నింకను చేరలేదనియు తెలిసికొనవలసియుండును. జీవుని బంధించుచున్నది ఈ మూడు గుణములేయని యిచట స్పష్టముగ చెప్పబడినందున వాని నుండి సత్వరముగ విడుదల బొందుటకై యాతడహర్నిశము ప్రయత్నపరుడు కావలసియున్నది. ఇచట రజ స్తమస్సులతోబాటు సత్త్వగుణముకూడ జీవుని బంధించుచున్నదని ఏల చెప్ప బడినదనగా, పూర్ణనిస్సంకల్ప స్థితియందు, లేక నిర్వకల్పావస్థయందు ఏ గుణమున్ను ఉండదు కావునను, అది సత్త్వగుణమునుగూడ దాటిని నిర్వికారావస్థ అయి యున్నందువలనను, అత్తఱి సత్త్వగుణమున్ను ఒకానొక బంధనముగనే యుండును. అయితే ప్రారంభములో రజస్తమస్సులనుదాటి ముందు సత్త్వగుణావస్థను కలుగజేసి కొని ఆపిదప దానినిగూడ దాటి పూర్ణనిర్వికల్పస్థితిని జేరవలసియున్నది. అదియే మోక్షము.

'మహాబాహో' – ఓ అర్జునా! నీ భుజపరాక్రమముచే బాహ్య శత్రువుల నెట్లు పరిమార్చుచున్నావో, అట్లే నిన్ను బంధించు నీ అంతఃశత్రువులగు త్రిగుణములను నిర్జించి, బంధవిముక్తుడవై ఆత్మసామ్రాజ్యాధిపత్యము నొందుము– అని 'మహాబాహో' అను సంబోధనచే అర్జుననకు తెలిపినట్లైనది.

'దేహే దేహిన మవ్యయమ్'– 'దేహమందు' అని చెప్పినందువలన ఆత్మ భగవానుడు, నాశరహితుడగు పరంజ్యోతి, అతిసమీపమగు దేహమందు అధివసించుచున్నాడని స్పష్టమగుచున్నది. కావున తీవ్రపరిశోధనచే, విచారణచే ఆతనిని ఈ దేహమందే కనుగొని తరింపవచ్చును. మఱియు 'అవ్యయమ్' అనుటవలన దేహాదులు నశించుచున్నను ఆత్మ నశింపదని స్ఫురించుచున్నది. ప్రపంచములోని సమస్త దృశ్యపదార్థములు 'వ్యయములు' – నశ్వరములు, ఆత్మయొకడే అవ్యయుడు – శాశ్వతుడు. కావున ప్రతివారును వారు ఏ స్థితియందున్నది ఒకింత విచారించుకొని, దేహమందా, లేక దేహియందా నిశ్చయించుకొని, దేహమందైనచో త్రిగుణములను క్రమక్రమముగ రహిత మొనర్చుకొని ఎట్టకేలకు దేహియగు పరమాత్మయందు చేరవలయును. అదియే సార్థకత.

**6. తత్ర సత్త్వం నిర్మలత్వా త్ప్రకాశకమనామయమ్**
**సుఖజ్ఞేన బధ్నాతి జ్ఞానసజ్ఞేన చానఘ.**

**వ్యాఖ్య :-** గుణములు మూడును ప్రకృతి (మాయా) జన్యములగుటవలనను, సత్త్వగుణముకూడ అందు చేరియుండుటవలనను అదియు మాయయొక్క ఒకానొక భాగమే అయియున్నది. అయితే అది శుద్ధభాగము. అది నిర్మలమగుటచే తక్కిన రెండిటి కంటెను శ్రేష్ఠమైనది. కావున వాంఛనీయమైనదే. కాని పూర్ణాత్మస్థితి యందదియు ఒకానొక అడ్డే అయియున్నది. దీపమునకు నల్లటి గాజుచిమ్నీ తొడిగినచో నెట్లుండునో ఎఱ్ఱటిది తొడిగిన నెట్లుండునో, తెల్లటిది తొడిగిన నెట్లుండునో, ఈ గుణములచే నావృతమైన ఆత్మయు ఆయా గుణములచే నావృతమగునపుడు అట్లుండునని తెలిసికొనవచ్చును. తెల్లటిచిమ్నీ నిర్మలముగానున్నప్పటికిని, అదియు ఒకానొక ఆవరణమేయగును. అట్లే సత్త్వగుణమున్ను సుఖాసక్తిచేతను, జ్ఞానాసక్తిచేతను ఆత్మను బంధించున్నదని యిట తెలుపబడినది. 'నేను సుఖవంతుడను' అను దేహేంద్రియాది క్షేత్రధర్మమైన సుఖమును ఆత్మయం దారోపించుట యను సుఖసంసక్తిచేతను, ప్రపంచ విషయమైన, లేక. పాండిత్య విషయమైన వృత్తిరూపమగు అంతఃకరణధర్మమును ఆత్మయందారోపించుటయను (వృత్తి) జ్ఞానసంసక్తిచేతను ఆ సత్త్వగుణము ఆత్మను బంధించుచున్నది. కావున అద్దానినిగూడ దాటి ఆ బంధమునుగూడ వదింలచుకొని కేవ లాత్మస్థితిని బడయుమని అర్జునునకు భగవానుడు బోధించుచున్నాడు.

'అనఘ' – 'అఘము' (పాపము) లేనివాడు అనఘుడు. పాపరాహిత్యము, నిర్మలచిత్తత్వము బ్రహ్మవిద్యోపదేశమునకు అర్హత అయియున్నది. అట్టి అర్హతను అర్జునుడ బడసెననది ఈ 'అనఘ' అను సంబోధనచే వ్యక్తమగుచున్నది.

**7. రజో రాగాత్మకం విద్ధి తృష్ణా సజ్గసముద్భవమ్**
**తన్నిబధ్నాతి కౌన్తేయ! కర్మసజ్గేన దేహినమ్.**

**వ్యాఖ్య :-** లభింపని వస్తువునందలి అభిలాషయే తృష్ణ. లభించినదానియందలి అభిమానమే సంగము. ఈ తృష్ణాసంగముల రెండిటిని రజోగుణము గలుగజేయుచున్నది. మఱియు అనేక బాహ్యాండంబర కర్మలచేతను. విషయాసక్తిచేతను. ఖ్యాతినార్జించవలెనను ప్రయత్నములచేతను. ఇంకను దృశ్యసంబంధములైన వివిధ క్రియాకలాపాముల చేతను రజోగుణము జీవుని బంధించివైచుచున్నది. 'నిబధ్నాతి'– సత్త్వగుణమును గూర్చి చెప్పినపుడు 'బధ్నాతి' అని చెప్పి, రజోగుణ, తమోగుణములను వర్ణించునపుడు 'నిబధ్నాతి' యని పేర్కొనుట గమనింపదగినది. రజోగుణ, తమోగుణములు జీవుని లెస్సగ బంధించివేయునని భావము.

(తరువాయి వచ్చే సంచికలో)

Beautiful City - Beautiful Hotel



DO NOT MISS

Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225



తిరువాయూరులో త్యాగరాజు వారి సమాధి ముందు ఎందరో సంగీత విద్వాంసులు వరుసలు తీరి వర్షవర్షమూ గానం చేస్తున్నారు

### కర్ణాటక సంగీత ఆద్యులు వాయిద్యపాద్యులు మార్గదర్శకులూ తెలుగువారే!

### కానీ తెలుగులోగిళ్లింట కర్ణాటక సంగీతం దృశ్య మాత్రమే!

# సంగీతానికి 'మార్గ'ళి(శి)రం!

పంచభూతాల సమ్మేళనమే ప్రకృతి. ఈ పంచభూతాలను తనలో ఇముడ్చుకుని ఏలుతున్నది... సంగీతం అంటే అతిశయోక్తి కాదు. ప్రపంచంలో అందరికీ అర్థమయ్యే తొలిభాష... సంగీతం ఒక్కటే. పువ్వులు పూచేందుకు ఓ కాలముంది. వర్షానికి... ఓ కాలం ఉంది వీచేగాలి... కురిసే మంచు... పెరిగే పంట... ఇలా అన్నింటికీ ఓ కాలం ఉంటుంది. సంగీతానికి భగవంతుడు ప్రత్యేకంగా సృష్టించిన మాసమీ... మార్గశిరం! ద్వాదశ మాసాల్లో అత్యంత పవిత్రమైన మాసంగా మార్గళిని భావిస్తారు.

'వేదాల్లో సామవేదం. దేవతల్లో ఇంద్రుడిని. మాసాల్లో మార్గళిలో నేను ఉన్నాను... భగవద్గీతలో కృష్ణుడు పలికిన మాటలివి. మార్గళి ప్రత్యేకత ఏంవిటో సాక్షాత్తు కృష్ణుడి మాటల్లోనే తెలిసిపోతోంది. ఆండాళ్ విరచిత 'తిరుప్పావై'లోని పాశురాల ఆలాపన కూడా ఈ మాసంలోనే ప్రారంభమవుతుంది. చిదంబరంలో నటరాజస్వామి ఈ మాసంలోనే నృత్యం చేస్తారన్నది ప్రతీతి. తిరుమలలో సుప్రభాతమునకు మారుగా తిరుప్పావై పాశురాలను చదువుతారు. అందుకే ఈ మాసంలో 'తిరువాత్తిరై తిరునాళ్' మహోత్సవం జరుగుతుంది. హరినామ సంకీర్తనంతో బృందగానం చేసేది కూడా ఈ నెలలోనే! ముంగిట ముత్యాల ముగ్గులు... ఆలయ గోపురాల్లో గంట శబ్దాలు... అభిషేక ఆరాధనలు... ప్రత్యేకపూజలు... ఈ మాసంలోనే! సినీలోకంలోనూ మార్గళికి పెద్దపీట వేశారు. 'మార్గళి తింగళల్లవా... ఇదు కన్నన్ పాళుదల్లవా...' (మార్గళి మాసమా... ఇది కృష్ణుడు వచ్చే వేళే కదా...) అంటూ ఏఆర్ రెహ్మాన్ సంగీత స్వరకల్పనలోని 'సంగమం' చిత్రంలో ఓ పాట ఉన్నది. ఈ నెల కోసమే పాట సన్నద్ధమైనట్టుంటుంది. సంక్రాంతి పాలపొంగలి పొంగిళ్ళదీ మాసమే!

# బ్రహ్మ నిర్ధారించిన యుగాంతం 2012 వెనుకనే ప్రారంభమైంది!!

## -అహం అనే భావన హృదయకుహరంలో చేరిననాడే వినాశానికి దారులేర్పడ్డాయ్!!-

యుగంలో అధర్మవికాసానికి విత్తులు నాటిననాడే యుగాంతానికి సంకేతాలు వచ్చాయ్. ఈ యుగాంతం అనేది ఒకరోజులో జరిగేది కాదు. ఇదొక దీర్ఘకాలిక పరిణామం. ఇందుకు విత్తులు నాటేవాడు మానవుడే! విషాలు పోసి ప్రకృతీ చైతన్యానికి విఘాతం కలిగిస్తూన్నవాడు మానవుడే!

మనిషి తనలో కాలుష్యం నింపుకున్ననాడే ప్రకృతి కాలుష్యానికి దోహదకారి అవుతున్నాడు. **గోబ్రాహ్మణ హితాయచ** అనే ధర్మసూక్తిని మానవుడు మరిచాడు. **గో**వును పూజించిన చోట క్షీరధార. ఆరోగ్యం ధారధారలుగా జాలువారుతాయి. **బ్ర**హ్మ జ్ఞానాన్ని అనుష్టించిననాడు **బ్రా**హ్మణుడు. మనిషిలో ప్రేమ, అనురాగం, వాత్సల్యం, దయ, దాతృత్వం, సహనం, కలపుగోలుతనం పెరుగుతుంది. సస్య, శ్యామల కోమల, విమల భావాలను శ్వాసల్ని మనిషి ఆలంబనంగా చేసుకుని, **సుజలాం సుఫలాం మలయజశీతలామ్** అంటూ ప్రకృతి పచ్చదనంతో వర్ధిల్లుతుంది. జాతీయకవి బకించంద్రుడన్న మాటల్ని ప్రార్థన పదాలు చేసుకున్నాం. ఆయన వంగబిడ్డయినప్పటికినీ, దేశవాసులందరూ దేశమాతకు కృతజ్ఞతా పూర్వకపు వందనముగా ఉండాలన్నాడు. ఆమాత మనకిచ్చే సౌభాగ్యాలన్నిటినీ పొందుపరచి 'వందేమాతరం' అన్నాడు. అదే గీతం దేశ స్వాతంత్ర్య పోరాటానికి ఆయుధమైంది.

దేశంబాగుంటే మనం బాగుంటాం. మనం బాగుండాలంటే దేశజనుల్లో ప్రేమ, సఖ్యత, సౌమ్యత, గుణశీలత చిగురించాలి. ప్రజల మధ్య పొంగి పొంగి పొరలాలి. అన్ని ప్రాంతాలవారి మధ్య అన్ని భాషల మధ్య పొంతన ఉన్నప్పుడే దేశము సౌభాగ్యవంతంగా ఉంటుంది. **దేశమనెడు దొడ్డవృక్షం ప్రేమయనెడి పూలెత్తవలెనోయ్** అన్నాడు గురజాడ అప్పారావు. కవివరేణ్యుని మాటలను మరచిపోయాం. ఏరోజున గాంధీ, నెహ్రూ, జిన్నాలు దేశవిభజన కత్తులకు పదును పెట్టారో, ఆ రోజునుంచీ దేశంలోని ప్రాంతాల జనులు విభజన భజనకు పాటు(టలు)లు పడుతూనే ఉన్నారు.

**ఆంధ్ర రాష్ట్ర విభజనం జరగడం ఆంధ్రులకే నష్టమైంది.** అంతవరకు ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నీతి విషయకపు మాతృభాష బోధన క్షీణిస్తూ, పూర్తిగ విస్మరించే స్థితికి వచ్చింది. ఆంధ్ర ప్రాంతాలు కొన్ని, తమిళ, కర్నాటక ఒరిస్సా ప్రాంతాల్లో కలసిపోయాయి. మాతృభాష తెలుగు నేర్చుకోవాలన్న జిజ్ఞాస కలవారికవకాశం లేకుండా పోయంది. చెన్నపట్టణం ఎదుగుదలకు కారణమైన తెలుగువారు మద్రాసును విడిచిపెట్టడం దురదృష్టం. ఏ మద్రాసు వారిదనుకుని, విద్యా, వాణిజ్య, పారిశ్రామిక, సినిమా నిర్మాణ, ప్రదర్శనశాలలను నిర్మించి మూడు పూవులు, ఆరు పిందెలుగా వర్ధిల్లచేసారో, వాటి సౌభాగ్యాన్ని చేజేతులా పోగొట్టుకుని ననాడే తెలుగు వైభవం, సమైక్యత, సఖ్యతల్ని కూల్చేసారు. స్నేహమల్లా విరోధంగా పరిణమించింది. పొట్టిశ్రీరాములుగారికిగానీ, టంగుటూరి ప్రకాశం పంతులుగారికిగానీ మద్రాసు విడిపోవడం యిష్టంలేదు. కానీ జయచంద్రుల్లాంటి తెలుగు నాయకులు పృథ్వీరాజ్ వంటి నికార్సు నాయకత్వానికి వెన్నుపోటు పొడిచినట్లు పొడిచారు.

రాజధాని వెదుకులాటలో కర్నూలుకు వెళ్ళి ఏమైనా అభివృద్ధి చేసారా, అదీలేదు. అక్కడ ఓ సంవత్సరం ఉండి, విశాలాంధ్రప్రదేశ్ అంటూ తెలంగాణా వారిని కలుపుకుని, హైదరాబాద్‌ను రాజధానిగా చేసుకుని, సీమాంధ్రప్రదేశాన్ని నిర్లక్ష్యం చేశారు. సీమాంధ్రులు, సినిమా ఆంధ్రులు కొండలను కొల్లగొట్టి పెద్దపెట్టున భవంతులు, పరిశ్రమలు, స్టూడియోల్ను భువనస్థాయికి భవనాలు కట్టడం, 13 జిల్లాలవారు హైదరాబాద్ సికింద్రాబాద్‌లను భాగ్యనగరం అంటూ రావడం, అక్కడే ఆస్తులను పెంచుకుని, అంతక్రితం రాజధానిగా ఉన్న కర్నూలునుగానీ, హైకోర్టు పెట్టిన గుంటూరునుగానీ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రల్లోగానీ పరిశ్రమలు స్థాపించి, ఉద్యోగాలు కల్పిద్దామనే ధ్యాసలేకుండా పోయారు. విద్యాలయాలు, వైద్యాలయాలు అభివృద్ధి చేద్దామనెడి జ్ఞానమును (తెలుగు భాషాభివృద్ధిని ఎప్పుడో మరిచారు) లేకుండా సమస్తమునూ హైదరాబాద్‌లోనే గుత్త పెట్టారు. ఏ ముహూర్తాన ఈ కలుపుదల జరిగిందోగానీ అప్పట్నుంచీ జయచంద్ర మహారాజులు పెరిగారు. వైషమ్యాలు పెరిగాయ్. హైదరాబాద్‌ను కూడా కోల్పోయే స్థితి వచ్చింది.

**భూమినాదన్న భూమి పక్కున నవ్వు** అనుచందాన తెలంగాణావారు సీమాంధ్రులను **జాగో జాగో** అన్నారు. తెలంగాణావారు మండలం రోజులు రాష్ట్రంలో మారణహోమం సృష్టించారు. ఆంధ్ర ఖజానాకు చిల్లుపడింది. రాష్ట్రం తిరుగోమనపు బాట పట్టింది. విభజింపు ఉద్యమం ఉధృతంగా, రాక్షసంగా పరిణమించింది. హైదరాబాద్ రాజధానిగా 10 జిల్లాలను విభజించి, వేరు రాష్ట్రం చేస్తున్నామనడంతో సీమాంధ్ర ఉద్యోగులు ప్రజలు ఉప్పెనగా తరలి పాలనను స్తంభింపజేశారు. ఇదే అదనుగా సోనియాగాంధీ విభజన శంఖం ఊదింది. ఇది నెహ్రూ కుటుంబపాలనలో క్రమం తప్పకుండా జరుగుతున్న అన్యాయం. సమైక్యాంధ్రాయే మా దృక్పథం అంటూ సీమాంధ్రలోని కేంద్రమంత్రులు కొందరు చిలుకపలుకులు పలుకుతూ, జయచంద్ర రాజకీయ కుటిల పలుకులవారయ్యారు. ఇరువర్గాల మధ్య అగ్ని గుండం సెగ నెగతోసారు. విభజనకు కేంద్రమంత్రులే అగ్గిపోసారు. ఈ రావణకాష్టం ఆరే మార్గంలేదు.

కేంద్రంలో తెలుగువారిపై అలసత్వం ఉన్నది. అది తొలగాలి! తెలుగుల మధ్య సఖ్యత పెరగాలి. అప్పుడే సర్వముఖాభివృద్ధి సాధ్యం!

# భరత భూమి ఔన్నత్యం

భరతభూమిని మనం తల్లిదేశం మాతృభూమి అని తెలుగుతల్లి ముత్యాల స్వరం అని స్మరించుకుంటున్నాం. కన్నతల్లిపై మనకున్న గౌరవాన్ని, ఆరాధనను ప్రతీ తెలుగువాడూ ప్రకటించుకోవాలి. మన దేశాన్ని భరతుడనే రాజు పూర్వం పరిపాలించ టం వలన ఈ పేరు వచ్చిందని మన పెద్దల విశ్వాసం.



అప్సరస మేనకకూ, మహర్షి విశ్వామిత్రునికి పుట్టిన బాలిక శకుంతల. ఆమె భర్త మహారాజు దుష్యం తుడు. వారిద్దరికీ పుట్టినవాడు భరతుడు. అతడు ఈ దేశాన్ని ఏంతో సుభిక్షంగా ఏలటంవలననే అతని పేరుమీదు గానే ఈ దేశానికి భారతదేశమని పేరు వచ్చింది.

ఈ దేశంలో సింధునది ప్రవహించుటవలన (ప్రస్తుతం సింధునది పాకిస్తాన్‌లో వున్నది) సింధుదేశమని పేరు వచ్చినా, హిందూదేశమని పేరుగాంచినా బ్రిటిషువారు పెట్టిన పేరు ఇండియా. ఇప్పటి వరకా పేరు స్థిరపడింది. మరీ పూర్వం ఈ దేశాన్ని జంబూద్వీపమని పిలిచేవారని వచనం. ఇప్పటికీ శుభకార్యాలలో మంగళశ్లోకాలు చదివేటపుడు "జంబు ద్వీపే భరత ఖండే, భరత వర్షే" అంటూ వంగ, కళింగ, కాశీ, అవంతీ, అయోధ్య అని కూడా వల్లిస్తుంటారు. వీటన్నింటిని సాక్షిగా ఈ ద్రుపదపరంపర జరుగుతున్నది. ●


ధర రూ. 1000/- మాత్రమే

## ఇంద్రజాల తాయత్తు

Indrajal Thayath

ఇంద్రజాల మొక్కలు అరుదుగా లభించే సముద్రపు మొక్కలు. పేరుకు తగినట్లే ఈ మొక్కలకు అద్భుత శక్తులున్నాయి. దీని ప్రస్తావన, శక్తి గురించి రావణ సంహిత, విశ్వసార, దావరతంత్ర మొదలగు అనేక పవిత్ర గ్రంథాలలో వివరింపబడివుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే ఆర్థిక ఇబ్బందులు ఒక కొలుక్కి వస్తాయి. మొండి బాకీలు వసూలౌతాయి. ఎప్పుడో తర్వాత రావలసిన పదవి, ప్రమోషన్, ధనలాభం ఇప్పుడే దక్కుతుంది. రాజకీయనాయకులు, ఉద్యోగస్తులు, అధికారులు, వ్యాపారస్థులు, విద్యార్థులు, అవివాహితుల ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే వారి జీవితంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి కలిగిస్తుంది. ఈ తాయత్తు ధరించిన వారిపై ఎవరూ చేతబడి చేయలేరు.



మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం

Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam

Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024

Since 1975 *T&C Apply

Ph. : 044-24837505, 09840259871

Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra


# ఋషులు, సత్పురుషులు



మన భూమిన జననమందిన ఋషులు, సత్పురుషుల కారణంగానే దేశం వైభవోన్నతిని పొందింది. వీరిలో నారదుడు, కశ్యపుడు, భృగువు, అధర్వుడు, దధీచి, భరద్వాజుడు, అగస్త్యుడు, లోమశుడు, గౌతముడు, కపిలుడు, దుర్వాసుడు, మార్కండేయుడు, వాల్మీకి, విశిష్టుడు, విశ్వామిత్రుడు, జమదగ్ని, యాజ్ఞవల్కుడు, వ్యాసుడు, శౌనకుడు ఆదిగాగల ఋషివర్యులెందరో! వీరిలో దధీచి తన శరీరంలోని వెన్నెముకను యిచ్చి ఇంద్రునికి వజ్రాయుధంగా దానమిచ్చాడు. దూర్వాసమహర్షి మహాకోపిష్టి కావటం వలన అనేకమందికి శాపాలు పెట్టి అవస్థలు పాలుచేసినవాడు. అలా శాపం పొందినవారిలో శకుంతల కూడా వున్నది. వాల్మీకి ఋషి రామాయణ గ్రంథాన్ని రచించి ప్రపంచానికి గృహస్థ ధర్మాన్ని బోధించినవాడు. విశ్వామిత్రుడు రాజర్షి నుండి బ్రహ్మర్షిగా మారినవాడు. సీతా రాముల కల్యాణానికి ఆయనే కారకుడు.

నారదుడు అందరికీ తెలిసిన మహర్షి, బ్రహ్మాచారి, దేవలోకంలోనూ, భూలోకంలోనూ అందరికీ తగవులూ తంపీలు పెట్టినా చివరకు మంచినే చేసినవాడు.

జమదగ్నికీ రేణుకాదేవికి పుట్టినవాడు పరశురాముడు. రగులుతున్న కోపంతో పలుమార్లు క్షత్రియులను పరశురాముడు పరిమార్చినాడు. పరశువు (గొడ్డలి)ను ధరించుటవలన పరశురాముడైనాడు.

పాశ్చాత్య దేశాలలోనైనా సరే నిన్నమొన్నటి దాకా తల్లులకు ఓటుహక్కు లేదు. ఓటు హక్కు కోసం వాళ్ళు ఎన్నో పోరాటాలు జరిపారు. మన దేశ స్త్రీలకు ఓటుహక్కు, పోరాటాలు జరపనవసరం లేకుండానే వచ్చింది. కాని మనదేశంలో కట్నాల బాధలు, అత్తింటి ఆరళ్లు, తనను ప్రేమించలేదనే అక్కసుతో నరికి చంపడం, యాసిడ్‌పోయటం లాంటి దురదృష్టకరమైన ఘటనలు అనేకం జరుగుతున్నాయి. వాటిని ఆపలేమా అనేది ప్రశ్న!

ఆదిమ సమాజంలో మాతృస్వామ్యం వుండేదట. అడవులలో వేటకు తల్లే నాయకత్వం వహించేదట. కాని మనకు తెలిసిన నాగరికతలో ఇంటా బయటా పురుషునిదే ఆధిక్యంగా కనిపిస్తున్నది. స్త్రీలు నిమిత్తమాత్రులు. నెలసరిబాధలు, పిల్లల్ని కనటం, పెంచటం, తల్లిదండ్రులను వదిలి అత్తవారింటికి రావటం అన్నీ ఆమె అధికారాలనూ, స్వాతంత్ర్యాన్నీ హరించివేశాయి. సమాజంలో స్త్రీ అస్తిత్వం తగ్గించబడి భోగవస్తువుగా, వంటింటి దాసిగా మార్చ బడింది. సుమతి, చంద్రమతి, దమయంతి, సీత, రేణుకవంటి పతివ్రతల కథలు వినిపించబడ్డాయి. గార్గిమైత్రేయి వంటి వారి కథలు వెనక్కునెట్టబడ్డాయి.

కుష్ఠురోగియైన భర్త వేశ్యాగమనాన్ని కోరగా సుమతి తట్టలో పెట్టి తీసుకెళ్ళిందనీ, భోజనంలో కుష్ఠురోగియైన భర్త వేలు వూడిరాగా ఆ వేలు పక్కనబెట్టి భోంచేసిందనీ, సూర్యోదయాన్ని ఆపిందనీ తాటాకులు మీద కెక్కించి రంగులు అద్దారు.

రేణుక అమ్మవారు భారత మహిళలకు ఆరాధ్యదేవత. జమదగ్ని భార్య అయిన ఆమె కేవలం ఒక తటాకంలో విహరిస్తున్న రాజదంపతులను మోహభావంతో చూసిందన్న సాకుతో జమదగ్ని చిన్నకొడుకు పరశురాముణ్ణి తల్లిని చంపమని ఆజ్ఞాపిస్తాడు. తల్లిని చంపి మరల బ్రతికించమని తండ్రిని రాముడు వేడుకుంటాడు. రేణుక మరల బ్రతికి భర్తతో కాపురం చేసిన మహా ఇల్లాలు. గృహిణికి పవిత్రస్థానం కల్పించిన భూమి. తండ్రి ఆజ్ఞాపిస్తే తల్లినైనా చంపాలా? అనుమానమొస్తే భార్యను చంపాలా? పితృస్వామ్య అహంకారానికి ఇది పరాకాష్ట. ఆనాటి దృక్పథం కావచ్చు. కాని ఈనాటికి విపరీతంగా చాలా బాధాకరంగా, అసహ్యంగా అనిపిస్తున్నది. ●

**హిందువులకు అత్యంత పవిత్రమైన జంతువు గోవు. కార్తీక మాసంలో గోపూజ చేయమని మన శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ మాసంలో గోపూజ ఎందుకు చేయాలో ప్రసిద్ధ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు తెలియజేస్తున్నారు.**



కార్తీకమాసంలో ప్రశస్తమైనవి రెండు తిథులు ఉన్నాయి. ఒకటి శుక్లపక్షంలో వచ్చే అష్టమి. రెండవది కృష్ణపక్షంలో వచ్చే ద్వాదశి. శుక్లపక్ష అష్టమని గోష్టాష్టమీ అంటారు. ద్వాదశినాడు చేసే పూజను గోవత్సపూజ అంటారు. ఈ రెండు రోజులు గోవును పూజించటంతో మంచి ఫలితాలు లభిస్తాయిని చెబుతారు. మఠాలలోను, దేవాలయాలలోను మూడు రకాల జంతువులకు పూజలు జరుగుతాయి. అవి గజపూజ, అశ్వపూజలు, పశుపూజలు. గోపూజ మాత్రం పరదేవతా పూజ. అసలు గోవుకు ఇంత విశిష్టత ఉందని తెలుసుకోవాలంటే గోపుట్టుకను తెలుసుకోవాలి.

# కార్తీక మాసంలో గోపూజ ఎందుకు చేయాలి?



చతుర్ముఖ బ్రహ్మసృష్టిలో అనేక ప్రాణులు పుట్టాయి. కానీ గోవు మాత్రం చతుర్ముఖ బ్రహ్మసృష్టిలోనిది కాదు. గోవును సృష్టించింది వసువులు. ఒకానొకప్పుడు ప్రజాపతి వసువులందరిని పిలిచి– “ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి ప్రాణిని సృష్టించండి. అది పరబ్రహ్మ స్వరూపమై ఉండాలి” అని కోరాడు. వసువులు తమ అశక్తతను తెలియజేశారు. అప్పుడు ప్రజాపతి వారికి “నూరేళ్లు ఎడతెరపిలేకుండా హోమం చెయ్యండి మీకు శక్తి వస్తుంది. ఆ శక్తితో ఓ ప్రాణిని సృష్టించండి” అని సలహా ఇచ్చాడు. అష్ట వసువులూ ప్రజాపతి సలహా పాటించి తమ శతసంవత్సర తపశ్శక్తితో గోవును సృష్టించాడు. ఇప్పుడు మనం చూస్తున్నవనీ ఆ గోవు సంతానమే!

వేదంలో గోవును “గౌరగ్నిహోత్రం” అని వర్ణిస్తారు. గోవు అగ్నిహోత్రమని అర్థం. గోవును అగ్నిహోత్రంగా భావించటం వెనుక ఒక రహస్యముంది. అగ్నిహోత్రాన్ని ఆరాధన చేస్తే ఐశ్వర్యం అబ్బుతుంది. అందుకే పూర్ణాహుతి అయిపోయిన తర్వాత ఐశ్వర్య ప్రాప్తికి సంబంధించిన ఆశీర్వచనం చేస్తారు. “మేధా విభూయాసన్ యశస్వీ భూయాసన్” అంటూ ఆ యజ్ఞభస్మం తీసి అవయవాలకు రక్షగా పెడతారు. అలాంటి అగ్ని స్వరూపానికి ప్రతిగా గోవును భావిస్తారు. అగ్ని ఎంత ఐశ్వర్యాన్నిస్తుందో గోవు కూడా అంతే ఐశ్వర్యం ఇస్తుంది. ప్రతిరోజూ హోమం చేసి పూర్ణాహుతి చేసి అగ్నిహోత్రం అనుగ్రహాన్ని పొందడం చాలా క్లిష్టమైన పని. ఈ ఫలితాన్ని సులభంగా పొందే అవకాశం గోపూజ ద్వారా లభిస్తుంది. గోవు పృష్టభాగంలో కాస్త పసుపూ కుంకం వేసి నమస్కారం చేస్తే లక్ష్మీదేవి వెంటనే ప్రసన్నురాలవుతుంది. లక్ష్మీదేవి నివసించే అయిదుస్థానాలను పెద్దలు నిర్ధారించారు. వాటిలో మొదటిది ఏనుగు కుంభస్థలం, రెండవది ఆవు వెనుకతట్టు. మూడవది తామరపువ్వు, నాలుగవది బిల్వదళం వెనుకభాగంలో వుండే ఈనెలు. అయిదవది సువాసీన పాపట ప్రారంభ స్థానం. అందువల్ల ఆవు పృష్టపూజతో లక్ష్మీదేవి ప్రసన్నురాలవుతుంది. దీనితోపాటుగా గోవును దానం చేయటం వల్ల విశేషమైన పుణ్యం వస్తుంది. ఉదాహరణకు, మనం ఒకరికి బట్టలు దానం చేస్తే, దానికి తగ్గ ఫలితమే దక్కుతుంది. కానీ ఒక గోవును దానం చేస్తే వెయ్యి గోవులను దానం చేసిన ఫలితం దాతకు లభిస్తుంది. మరి గ్రహీతకో? అతని తపశ్శక్తి క్షీణించకుండా ఏకాసిని సహస్రం అనే మంత్రాన్ని దేవాలయంలో కూర్చుని పారాయణం చేయాలి. గోసేవనం చాలా గొప్పది. అందుకే చాలామంది ఆవుకు కాస్తంత పచ్చగడ్డి పరకలు తినిపించి, ప్రదక్షిణం చేసి, గంగడోలు దువ్వి, వెనక తట్టి, పృష్టభాగంలో పసుపు కుంకమ వేసి వెడతారు. దీని వల్ల వచ్చే ఫలితం అపారం. పరమాత్ముడు ఆ గోవు శరీరానికి ఎన్ని వెంట్రుకలున్నాయో లెక్కపెడతాడు. ఒక్కొక్క వెంట్రుకని ఒక్కొక్క సంవత్సరంగా తీసుకుని ఆ సంవత్సరంలో ఈయన నూరుయజ్ఞాలు చేశారని లెక్క వేస్తారు. ఇదే విధంగా గోవును హింసిస్తే వచ్చే ఫలితంగా కూడా చాలా తీవ్రంగా ఉంటుంది.

ఒక పరమ సాత్వికమైన వ్యక్తిని ఇల్లుదాటిపోయేవరకు కొడితే ఏ పాపం వస్తుందో నిష్కారణంగా ఆవు ఒంటి మీద చెయ్యిపెట్టి కొడితే ఆ పాపం వస్తుంది. మన ప్రపంచంలోని 84 లక్షల జీవరాసులలో మలమూత్రాలు సుగంధభరితాలైన ప్రాణి గోవొక్కటే. దాని మూత్రపురీషాలు సువాసనతో కూడుకుని ఉంటాయి. ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, ఆవు మూత్రం, ఆవు పురీషం అంటే ఆవు పేడ ఈ అయిందిటిని కలిపీ పంచగవ్యం అంటారు. దీనిని సమంత్రకంగా లోపలికి పుచ్చుకుంటే పెద్ద పెద్ద క్రతువులు చేసేటప్పుడు శరీరంలో వున్న పాపాలన్నీ తొలగిపోతాయి. ఆయుర్వేదం వేదానికి ఉపాంగం కాబట్టి గోమూత్రంతో ప్రత్యేకంగా తయారు చేసే ఔషధి గురించి చెబుతారు. ఈ ఔషధికి గోమూత్ర శిలాజిత్ అని పేరు. దీనిని సేవించినవారి శరీరానికి విపరీతమైన రోగనిరోధకశక్తి వస్తుంది. గోశాలలో ఉండే దర్భల్నితెచ్చి హోమంచేస్తే దానివల్ల అజేయులవుతారని నమ్ముతారు. అందుకే పూర్వం రాజులు ప్రత్యేకంగా గోశాలలు పెంచి, ఆ గోవులు తిరిగే ప్రాంతంలో వాటి మలమూత్రాలు ఉండేచోట గడ్డిపెంచేవారు. అవి ఎత్తుగా పెరిగి ఉండేటట్టుగా కాపాడేవారు. యుద్ధ సమయంలో గోశాలలో పెరిగి దర్భగడ్డితో హోమం చేసేవారు. అందుకే కార్తీకమాసంలో గోష్టాష్టమి, ద్వాదశి తిథినాడు గోపూజ తప్పని సరిగా చేయాలి. మనవాళ్ళు గోవును మరిచారు. ●

## కంచిస్వామి - గోశాల

నడిచే దేవుడని పేరు పొందిన కంచి కామకోటి పీఠాధిపతులు చంద్రశేఖరేంద్ర సరస్వతి మహా స్వామికి గోవులంటే పరమ ప్రీతి. ఆయన వీలైనంత ఎక్కువసేపు గోవులతో గడిపేవారు. ఒకసారి మహాత్మాగాంధీని కలుసుకోవాల్సి వస్తే గోశాల లోనే కలుసుకున్నారు. అక్కడే మాట్లాడుకున్నారు. పరమాచార్య స్వామివారు శ్రీశైల క్షేత్రానికి వెళ్లినప్పుడు కూడా మఠంలో విశ్రాంతి తీసుకోకుండా గోశాల లోనే నిద్రపోయేవారు. ఒకసారి ఆయన ఏకాదశి రోజున బయటకు వెళ్తున్నారు. పొలం గట్టువెంట నడవాల్సి వచ్చింది. ఆ పొలం నూతి దగ్గరకి రెండు ఆవుల్ని తీసుకు రమ్మని, ఆ నూతిగట్టు మీద కూర్చుని ఆరోజంతా భగవధ్యానంలో గోవులతో గడి పారు.





# వేదములు పుట్టిన దేశంలో పుట్టి వేదసారం గ్రహించకపోవడం వెట్టితనమే!

## - వేదజనితమైనదే తెలుగు భాషయని ఎందరెరుగుదురు? -

వాల్మీకి రామాయణం, వేదవ్యాసుని మహాభారతమూ, మహాభాగవతములు తెలుగులో వెలువడిన తరువాతనే పురాణ ఐతిహాసిక సాహిత్యం విస్తృతీకరణ జరిగింది.

అన్నం వండుకుని తినడం నుంచీ శరీరారోగ్యాన్ని కాపాడుకుంటూ పూర్ణాయుష్షను పెంపొందచేసేవరకూ గల మనుగడనూ, జీవన ధర్మాలనూ వేదమే చెప్పింది. వీనులకు విందొనరించే సంగీత క్రియా విధానాన్నీ, తత్కారణంగా రోగ నివారణ, ఆనందమయ జీవితం అనుభవించడమనేది కూడా వేదమే చెప్పింది. **కలిసినడు, కలిసిమెలిసి ఉండు, వృత్తివర్ణాలే తక్క, హెచ్చుతక్కుల మనుగడ వ్యత్యాసం అనేది లేదనీ, ఈ పరస్పరానుగతం ద్వారా పోటీ అన్నది, తగాదాలు వంటి వాటికి స్థానంలేదని, పుట్టుటనుంచీ గిట్టుటవరకూ ఈ పరస్పర సహకారం కొనసాగాలని వేదమే ప్రవచించింది.** వేదాన్ని అనుసరించకపోవడం, కులాలు సృష్టించుకుని వేదనను భవిస్తున్నాం.

వేదాధ్యేతల సౌకర్యం కోసం వ్యాసమహర్షి ఋక్కులనన్నీ ఒకచోట కూర్చి ఋగ్వేదంగానూ, యజుస్సులన్నిటినీ ఒకచోట కూర్చి యజుర్వేదం గానూ, సామల నన్నిటినీ ఒకచోట కూర్చి సామవేదంగానూ, అధ్వర్య మంత్రాలను అధర్వణవేదం గానూ విభజించి వేదవ్యాసుడయ్యాడు. ఈ కూర్పులనే సంహితలంటారు. ఈ సంహితలను వ్యాసమహర్షి పైల, వైశంపాయన, జైమిని, సుమన్తులనే తన నల్గురు శిష్యులకు ఉపదేశించాడు. తరువాత కాలంలో ఆ కూర్పులు ఎన్నో మార్పు పొందాయి.

**"వేద సర్వం ప్రతిష్ఠితమ్"** వేదాల్లో అన్ని విషయాలున్నాయి. వేదాలు మనకందించే జ్ఞానం చాలా దివ్యమైనది. ప్రపంచంలోని వాఙ్మయ భాండాగారంలో మొట్టమొదటి ఆవిర్భవించింది ఋగ్వేదం. ఈ ఋక్సంహితలోని మంత్రాలను దర్శించిన మహర్షులెందరో ఉన్నారు. వారిలో వశిష్ఠుడు, భరద్వాజుడు, విశ్వామిత్రుడు, వామదేవుడు, గృత్సమదుడు, దీర్ఘతముడు, అగస్త్యుడు, గౌతముడు మొదలగువారు ముఖ్యులు.

దేవతాస్తుతిపరమైన మంత్రాల సమూహమే ఋగ్వేదం. ఇందులో ఎందరో దేవతలు స్తుతింపబడ్డారు. అందులో ముఖ్యమైనవాళ్లు ముప్పై ముగ్గురని విమర్శకుల అభిప్రాయం. అందులో ఎక్కువ భాగం అంటే నాలుగోవంతు సూక్తాలు ఇంద్రుణ్ణే స్తుతిస్తున్నాయి. ఇతడు దేవునిగా, జలాధిపతిగా, యుద్ధాధిదేవతగా కీర్తింపబడ్డాడు. వేదాల్లోని ఇంద్రునికీ, పురాణాల్లోని ఇంద్రునికీ చాలా బేధం ఉంది.

ఋగ్వేదంలో స్తుతింపబడిన దేవతల్లో రెండవ స్థానం అగ్నిది. అతడు సుమారు 200 సూక్తాల్లో స్తుతింపబడ్డాడు. తరువాతి స్థానాల్లో సోముడు, అశ్వినీ దేవతలు, మరుత్తులు, వరుణుడు, ఉషస్సు, సవిత, పూష, విష్ణువు, బృహస్పతి, రుద్రుడు, యముడు, ద్యావాపృథువులు మున్నగువారున్నారు.

హస్తపాదాది అంగములు పురుషునకు సహాయంగా ఉండి రక్షించునట్లు శిక్ష, వ్యాకరణం, నిరుక్తం, ఛందస్సు, జ్యోతిషం, కల్పం అనే ఆరు వేదాంగాలు వేదపురుషుని రక్షించడానికి ఏర్పడ్డాయి.

అందు మొదటిది శిక్ష. వేదములందున్న ఉదాత్తమ దాత్తస్వరిత స్వరములు. ఆకారాది వర్ణములు, ఉచ్ఛారణ కాలం, ప్రయత్నం అవి శాస్త్రయోగ్యమగునట్లు తీర్చిదిద్దే విజ్ఞానరాశి శిక్షా శాస్త్రం. **"శిక్షా ఘ్రాణంతు వేదస్య"** అని చెప్పినట్లు శిక్ష వేద పురుషునకు నాసికాస్థానం. రెండవది వ్యాకరణం. వ్యాకరణం వైదిక లౌకిక శబ్దాల సాధుత్వ విజ్ఞానాన్ని బోధిస్తుంది. "ముఖం వ్యాక్యరణం స్మృతం" వ్యాకరణాంగం వేదపురుషునకు ముఖస్థానం.

వేదశబ్దాల అర్థాన్ని వివరించి జ్ఞానాన్ని బోధించే శాస్త్రం నిరుక్తం. ఇది వేదాంగాల్లో ముఖ్యమైనది "నిరుక్తం శ్రోత్రముచ్యతే" నిరుక్తం వేదపురుషునకు శ్రవణేంద్రియస్థానం. శ్రవణేంద్రియానికి 'శ్రుతి' అనే పేరుంది. మనం వేదాలను గురువులు చెప్పగా శ్వత్రం ద్వారా విని ధారణ చేస్తున్నాం. అందుచేతనే వేదాలకు 'శ్రుతి' అనే పేరు సార్థకమయింది.

శిక్షాశాస్త్రం వైదిక శబ్దాలను శాస్త్రసమ్మతంగా ఉచ్ఛరించాలని చెబుతుంది. వ్యాకరణం శబ్దసాధుత్వ విజ్ఞానాన్ని ప్రతిపాదిస్తుంది. నిరుక్తం అర్థాన్ని బోధిస్తుంది. శబ్దంకంటే అర్థం గొప్పదే కదా!

వేదార్థజ్ఞానాన్ని నిరుక్త శాస్త్రం ద్వారా అందించిన యాస్క మహర్షి :

**"స్థాణురయంభారహారః కిలాభూదధీత్యవేదం నవిజానాతి యోర్థం**
**యిూర్థజ్ఞిత్ సకలం భద్రమశ్ను తేనాకమేతి జ్ఞానవిధూతపాప్మా"**

అనే మంత్రం అర్థజ్ఞానం లేని కేవలం వేదపాఠకుడు వేదాల్లో ఉన్న ఐహికార్థ విజ్ఞానరత్నాలు, ఆ ముష్మికార్థ మణులు మున్నగు మిక్కిలి విలువైన పదార్థ విజ్ఞానరాశి జ్ఞానం లేనివాడై బరువును మోసినవాడవుతాడు.

**సహిజ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే**

అని మానవుని పవిత్రింపజేయడంలో జ్ఞానంతో సమానమైంది మరొకటి లేదని చెబుతుంది. అదే విధంగా గీతాకారుడు

**జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతేర్జున-**

జ్ఞానాగ్ని శ్రేయస్సుకు ప్రతిబంధకంగా ఉండే సమస్త కర్మలను భస్మమొనరిస్తుంది అని చెప్పాడు. యాస్క మహర్షి మరో మంత్రంలో

**"యద్గృహే తమవిజ్ఞాతం నిగదేనైవ శబ్ద్యతే**
**అనగ్నావివశుష్కైధో నలజ్జలతి కర్హిచిత్"**


కాష్ఠసమిధలు బాగా ఉండి ఉన్నప్పటికీ అగ్నిలేని ప్రదేశంలో ఉంచితే అవి ప్రజ్వలించినట్లు వేదాధ్యేతలు అర్థవిచారణ చేయకుండా కేవల శబ్దమే నేర్వడంవల్ల ప్రయోజనం చేకూరదు. వేదపురుషుని అంగాలలో ఛందస్సుది పాదాల స్థానం. అవి సర్వానుక్రమణంచే నడకను నిర్దేశిస్తాయి. "ఛదహ్లాదనే" అనే ధాతువు నుండి 'చంధస్సు' అనే పదం ఏర్పడింది. గురులఘువులు, వాటి ఆవృత్తి, నియమపూర్వక విచ్ఛేదం (యతి), లయ మొదలగు వాని సహాయంతో నడక సాగిస్తూ ఛందస్సు ఆహ్లాదాన్ని కల్గిస్తుంది. ఋగ్వేదంలో 26 రకాల ఛందస్సులున్నాయి.

**"అగ్నిమీశేపురోహితం యజ్ఞస్యదేవమృత్విజమ్ హోతారం రత్నధాతమమ్"**

అనే మంత్రం గాయత్రీ ఛందస్సులో నడుస్తుంది. ఇందులో ఎనిమిది అక్షరాలు గల మూడు పాదాలున్నాయి. ఉష్ణిక్, అనుష్టుప్, బృహతి మొదలైనవి ఇతర రకాల ఛందస్సులు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు 'గాయత్రీ ఛందసామహమ్' అని అనడం చేత గాయత్రీ ఛందస్సు గొప్పదనం తెలుస్తుంది. వేదంలో కల్పానిది హస్తస్థానం. శ్రుతసూత్ర గ్రంథాల ద్వారా యజ్ఞయాగాదుల ఆచరణ విధానాన్ని తెలుపుతుంది. జ్యోతిషానిది నేత్రస్థానం. గ్రహ నక్షత్రాదుల కదలికను, కాలగమనాన్ని తెలియజేస్తూ భూత భవిష్యద్వర్తమానాల ఫలితాలను తెలియజేస్తుంది. ఇటువంటి వేద సమాహార అక్షఋలతో తెలుగు భాష జనించింది ●



# ఎనిమిది దశాబ్దాల వయసుగాడు! ఎనిమిది శతాబ్దాల వరకూ మరచిపోని చిత్రాలు గీసాడు! చలనచిత్రాలు తీసాడు!



## సత్తిరాజు వారి బాపు - మాకు 'సత్‌చిత్' చిత్రాలను గీసి చూపు!

ఫిలిండైరెక్టర్ అని అనరాదు. ఇల్లస్ట్రేటర్, కార్టూనిస్ట్, డిజైనర్ అమ్మో! బాపుగారి బొమ్మే బొమ్మా అని రాగంతీసి అంటారు. కళాప్రపూర్ణుడు బాపు 80వ వసంతంలోకి అడుగిడినారట!

ఎవడమ్మా! వాడెవడమ్మా! మనం చూసిన అందాలరాముడు, సంపూర్ణ రామాయణం, సీతాకల్యాణం, శ్రీరామరాజ్యం – చలనచిత్రాల శిల్పి వాడేనమ్మా! సీతమ్మవారిని, రామలక్ష్మణులనూ, ఆంజనేయుల వారినీ, పెను అప్సరసల్నీ, కను వాల్మీకి రామాయణాన్ని, విను! కౌసల్యా సుప్రజారామా చిత్రాల్నీ శిల్పాలుగా కాగితంపై చెక్కిన శిల్పియమ్మా! ప్రవరాఖ్యుడు చూచిన వరూధిని కన్నా, ఇంద్రకొలువులోని రంభా ఊర్వశిలకన్నా, విశ్వామిత్రుణ్ణి మోహింపజేసిన మేనక కన్నా, 'బాపు' గీసిన ఒంటి, రెండు జడల తెలుగు అమ్మాయిలనే అందాల కొలువు చేసాడమ్మా!

తిరుపతి వేంకటకవుల్లా **బాపు – రమణ**లు కలిస్తేనే పఠన కావ్యమైనా, దృశ్యకావ్యమవు తుంది. కలం కుంచెలు కలిసి 'బుడుగు'నూ తయారుచేసారు. సీగానపెసూనాంబను చేసారు. అందుకే అందరూ 'బాపూరమణీయం' అన్నారు. ఈ రమణీయ ద్వయం నాందిగీతం పలికినది 'బాల' పత్రిక. బాల అన్నయ్య, బాల అక్కయ్య న్యాపతి రాఘవరావు, కామేశ్వరరావు గారలు అక్షయమైన కలయికకు ప్రధాన సంభూతులు. సప్తగోదావరిలో, గౌతమీ వశిష్ఠులు సంగమించినట్లు దశాబ్దాలు పై చిలుకు సలలిత సాహిత్య సుధా క్షీరసాగరాన్ని పుట్టించి, శత దశాబ్దాలు వర్ధిల్లే రమణీయ సాహిత్య శక కారకులయ్యారు. రమణలేని లోటు లోటనిపించినా 'బాపు'లో రమణను చూస్తూ మరి ఇరు దశాబ్దములు పూర్ణచంద్రుడై వర్ధిల్లాలని ఆశీర్వ దిస్తున్నాను. ఆకాంక్షిస్తున్నాను.

# రాధాకృష్ణ రాయుల తెలుగు విజ్ఞాన సమితి రావూరి భరద్వాజ మరణానంతరం ఆయన మనమరాలు కందచేసిన పురస్కారం!



డా॥ రావూరి గారి మనవరాలు శ్రీమతి సౌమ్య, అధ్యక్షులు డా॥ ఎ.రాధాకృష్ణరాజు, ప్రధాన కార్యదర్శి ఎ.కె.జయచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు - ఎస్.ఆర్.నాయుడు, చంద్రశేఖర్ కంబార, శ్రీ కె.వి.రావు, శ్రీ మునిస్వామిరాజు, శ్రీ ఎం.ఎస్.చంద్రమోహన్, శ్రీమతి బత్తుల అరుణాదాస్

బెంగుళూరు మహానగరంలో గత ఆరు దశాబ్దాలుగా తెలుగు భాషా సంస్కృతుల వికాసానికిఎనలేని సేవలందిస్తోన్న సంస్థ తెలుగు విజ్ఞాన సమితి ప్రతియేటా వివిధ రంగాల్లో గణనీయ సేవలందిస్తోన్న ప్రముఖులను గుర్తించి వారికి ప్రతిష్ఠాత్మక శ్రీకృష్ణదేవరాయ జాతీయ పురస్కారాన్ని అందజేస్తోంది. ఈ క్రమంలో 2013 సంవత్సరానికి గాను శ్రీకృష్ణదేవరాయ జాతీయ పురస్కారానికి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ప్రముఖ తెలుగు సాహితీవేత్త డా. రావూరి భరద్వాజ్‌గారిని ఎంపిక చేయడం జరిగింది. అయితే అవార్డును అందుకునేలోగా ఆయన స్వర్గస్థులు కావడంతో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును మరణానంతరం డా. రావూరి గారి మనవరాలు శ్రీమతి సౌమ్యకు బెంగుళూరులో ఇటీవల అత్యంత ఘనంగా జరిగిన ఒక కార్యక్రమంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ప్రసిద్ధ కన్నడ సాహితీవేత్త శ్రీచంద్రశేఖర కంబార చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

# కాళోజీ చమక్కులు!

తెలుగునాట ఎందరో నారాయణరావులున్నారు. కాని కాళోజీనారాయణరావు మాత్రం ఆయనకు ఆయనే సాటి. కాళోజి తాను గర్వభంగం చెందిన మూడు సంఘటనలు ఎప్పుడూ చెప్తారు!

ఆయన బంధువుల్లో కృష్ణాబాయి అనే ఆమె నిప్పులు కూడా కడుక్కునేటంత నిష్ఠాపరురాలు. ఒకసారి బయట వాన కురుస్తూంటే చూరు కింద ఒక మాలపిల్లవాడు తడుస్తూ నిలబడ్డాడట. కానీ ఆమె మైలపడ్డాననుకుంటుంది గదా అని కాళోజి ఆ పిల్లవాడిని లోపలికి పిలవలేదు. అయితే ఆ ఇల్లాలు వాడిని అమాంతం ఎత్తుకొచ్చి శుభ్రంగా తుడిచి వాన వెలిశాక పంపించిందంట. ఆ తర్వాత ఆమె తలారా స్నానం చేయడం వేరే కథ. ఆమెలోని మానవత్వానికి నివాళులర్పించా రాయన.

మరోసారి సంపన్నుడైన లాయరు మిత్రుడిని "అన్నా వదినగారికి ఒక దోమతెర కొనగూడదూ, ఆమెకి తరచు సుస్తీ చేస్తోందిగదా" అంటే "కాళోజీ! మాది ఉమ్మడి కుటుంబం. ముందు ఆ 30, 40 మందికి కొన్నాక ఆమెకి కొనాలి" అన్నాడట. తన కుటుంబం వరకైనా సమానత్వం పాటించినందుకు ఆయనకి కాళోజి తల వంచి నమస్కరించారట.

మూడో సంఘటన జాతీయ పోరాటంలో కాళోజిని లాకప్పులో పెట్టినప్పుడు ఆ సెల్‌లో ఓ దొమ్మరతను క్రిమినల్ కేసులో అరెస్టయి ఉన్నాడట. విద్యావంతుడైన ఈ యువకుడు కూడా తనతోపాటు లాకప్‌లోకి రావడం చూసి అతను ఆశ్చర్యంగా "నువ్వు ఏ సెక్షను క్రింద అరెస్టయి వచ్చినవ్ బాబూ? ఎవర్నయినా కొట్టినావా, చంపినవా? ఏంది?" అని అడిగితే ఈయన ముక్తసరిగా "లేదు.. లేదు.. లేదు" అని చెప్పారుట. "ఒహో అయితే గాంధీ మరాజ్‌కీ నిజాం సర్కార్‌కీ లడాయి అవుతున్నదట. దాన్లోగాని వచ్చినవా?" అని అడిగాడుట. పాండిత్యానికి, ప్రజల భాషకి తేడా గుర్తించి కాళోజీ ఆశ్చర్యపోయారట. ఇలాంటి కథలెన్నో చెప్తారు కాళోజీ. ఆయన జీవితాన్ని చూసే దృష్టే వేరు!!

# నాణేలపై తెలుగు వెలుగులు

**తెలుగు'కు ఉన్న ఉన్నతస్థానమేఁవిటో గాంధీగారికి బ్రిటిష్‌వారి కాలంలో ఉన్న నాణెములనున్న తెలుగు అక్షఱాలను చూపారు. భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు చూపించారు!**

**తెలుగన్న తెలుగురా! దేశ**
**భాషలందు మిన్నరా! ఓరి**
**తెలుగు వారిరువురెన్నడు! ఓరి**
**కలువనే కలియని, కలహప్రియులోరి!**



తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా బాపట్లకు చెందిన ప్రముఖ ఐంద్రజాలికుడు, నాణేల సేకరణకర్త నందా ఆంజనేయదత్తు తెలుగు అక్షరాలు లీనుతున్న బ్రిటీష్ కాలంనాటి నాణేల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లా బాపట్లలో ప్రారంభమైన ఈ ప్రదర్శనలో 1919 కాలంనాటి అర్ధరూపాయి (ఎనిమిది అణాలు), బేడ పావలా (నాలుగు అణాలు), రెండు అణాలు, ఒక అణా, రెండు పైసల నాణేలపై ఇతర భాషలపైన వాటి విలువను తెలిపే తెలుగు అక్షరాలు ముద్రించి ఉన్నాయి.

# మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి

## -ఎన్నో అక్షర స్మృతులను తలపుకు తెచ్చిన ధన్యజీవి!!-

**తెలుగు భాష వెలుగుదనం కోసం।**
**తెలుగు సాహిత్య వికాసం కోసం।**
**తెలుగు భారతీ భాష్యకారుల కోసం।**

–ఎంతో, ఎంతెంతో కృషిచేసినవారు రాజమహేంద్రవరపుర కవులు. తెలుగుభాషా సాహిత్యానికి తొలికాణాచి రాజరాజమహేంద్రవరం. నోరుతిరగనివారికది రాజమండ్రి.

రాజమహేంద్రవర పురమెంతగొప్ప సాహితీ క్షేత్రమో ఆదికవి, వాగనుశాసనునిగా గణుతి కన్న నన్నయ్య భట్టారకుని 'మహేంధ్ర భారతగ్రంథం' చెబుతుంది. అదే రాజమహేంద్రవరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థాన కవియైన శ్రీపాద కృష్ణమూర్తి గారి సాహితీ గరిమే చెబుతుంది. ఈయన రామాయణ, భారత, భాగవత గ్రంథాలను పుక్కిటపట్టి వ్రాసారు.


ఇహ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారు కవియైననూ కవిజనారాధ ప్రియుడు, కవిజనాశ్రయుడన్న పేరుకు తగ్గినట్టు 'ఆంధ్రపురాణం' సాహితీ సారస్వ సరస్వతీ ప్రసన్నులను గూర్చిన గ్రంథరచనం చేసారు. భాషా ప్రవీణులైన శాస్త్రిగారు సాహితీ వతంసులలో అజాతశత్రువు కాబట్టే – పద్యానికి రాగం యుక్తంకాదన్న భమిడిపాటి కామేశ్వరరావు 'ప్రబుద్ధాంధ్ర'లో పద్యమే పనికిరాదన్న శ్రీపాద సుబ్రహ్మణ్యం శాస్త్రులిరువురూ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారి పద్య రచనను మెచ్చుకోవడం విశేషం. అందుకే మధునాపంతులవారిని అజాతశత్రువు అని అభివర్ణిస్తున్నాను. 1954 సం॥ము ఫిబ్రవరి 20నాడు ఆయనకృతి 'ఆంధ్ర పురాణం' తొలిభాగం కోటిలింగాల గట్టయిన గోదావరి (గౌతమీ) తీరంలో ఆవిష్కృతమైంది. కథక చక్రవర్తి శ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రిగారు గ్రంథావిష్కరణం చేసారు.

శాస్త్రిగారిల్లు కవితానిలయం. విశ్వనాథ, శ్రీపాద, భమిడిపాటి, జమదగ్ని, మల్లంపల్లి శరభయ్యగారు నిత్యమూ వచ్చేవారు. కాటూరి, శివశంకర్‌స్వామి, ఇంద్రగంటి, తిలక్, గడియారం, పుట్టపర్తి, పురిపండా, గొర్రెపాటి, మొక్కపాటి వంటి కవిదిగ్గజాలతో మధునాపంతులవారిల్లు కవిజనాశ్రయనిలయంగా కలకలలాడుతూ కలం, గళం రెండు చిందులేస్తుండేవి. నిజానికది సరస్వతీ వీణానాదం చేస్తున్నట్లుగానే ఉండేది.

ఆయన 35వ ఏట 'ఆంధ్ర రచయితలు" గ్రంథరచన చేసారు. ఏవిధమైన వార్త సౌకర్యములేని రోజుల్లో ఆయా రచయితల విషయ విశ్లేషణం చేయడం ఎంతకష్టమో ఎరుంగని విషయం కాదు. 113 మంది కవుల జీవితసాహిత్య చిత్రణ చేసారంటే– అదొక భగీరథ ప్రయత్నమే! కందుకూరివారి 'కవుల చరిత్ర' తరువాత అంత విషయసేకరణం చేసి, గ్రంథస్తం చేయడం సామాన్య రచయితలకు అలవికాని పని.

గతం లేనిదే వర్తమానం లేదు. గత సాహితీవతంసుల చరిత్ర చెప్పడం– వర్ధమాన రచయితల ముందు నడకకు ఆధారభూతమవుతోందని మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు దీర్ఘదృష్టితో భూతకాలపు సాహితీవతంసుల జీవిత విశ్లేషణనూ, సాహితీ వైభవ చిత్రీకరణను వైభవోపేతంగా కంఠస్తం కావించినట్టుగ గ్రంథస్తం చేసి తెలుగుజాతికి, భాషాఖ్యాతికి మార్గదర్శనం చేయడం ఒక 'యాగం' వంటిది. ఇంకా చెప్పాలంటే గత సాహితీవతంసుల కృషిని భూతద్దంలో (ఈ కాలంవారికి చెప్పాలంటే) 70 ఎంఎం చిత్రంగా దృశ్యీకరణం చేసారు. పరవస్తు చిన్నయసూరి, కోరాడ రామచంద్రశాస్త్రి, బహుజనపల్లి సీతారామాచార్యులు, గురజాడ, గిడుగు, జయంతి రామయ్య, పానుగంటి, కొమర్రాజు, శ్రీపాద, తిరుపతి వేంకటకవులు గడియారం, ఉమర్ ఆలీషా, కట్టమంచి, దేవులపల్లి, జాషువా, నోరి– ఇలా ఒకరా, ఇద్దరా, పదుగురా, వందమంది కవుల చరిత్రను, వారి సాహితీ కృషీవలత్వాన్ని కన్నుల ముందు ప్రత్యక్షపరచడం సామన్యం కాదు!

ఇంతటి విశిష్టగ్రంథాన్ని వారి కుమారులు మధునామూర్తి, వారి మనుమడు శేషాద్రి శేఖర్‌లు, మరికొందరు ఉద్దండ రచయితల్ను చేర్చి పునర్ముద్రణను చేయడం ఆ సాహితీ వంశానికే చెల్లింది. వీరు క్రొత్తగా చేర్చిన రచయితలలో, ములుగు పాపయారాధ్యులు, గాడేపల్లి వీర రాఘవ కవి, పూతలపట్టు శ్రీరామిరెడ్డి, వంగూరి సుబ్బారావు, వావిళ్లవారు, శేషాద్రి రమణ కవులున్నారు. మనకు తెలియని నూతన సంఘటనలు, అబ్బురపరిచే వారి కలం చిందులు, పద్యాలు అన్నిటినీ ఈ పుస్తకంలో క్రోడీకరించి తండ్రితాతలకు తీసిపోని, ఒకశతాబ్ద సాహితీశకాన్ని మనముందుంచారు. ఆ కవుల వ్యక్తిత్వం, పాండిత్యం, సాహితీ వైభవం చదువరులకు మంచి స్ఫూర్తినిస్తుంది. మధునాపంతులవారు ఆ కవుల ప్రతిభను హృదయానికి హత్తుకునేలా రూపొందించారు. అంతటి మహోదయుని కృషిని పునస్మరణం చేయించిన వారి కుమారులకు మనుమలకు మనం ఋణపడి ఉన్నాం.






ఫిక్కి మహిళా సభ్యుల సంఘం వారు 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 30 మంది మహిళలను ఢిల్లీ ఐ.టి.సి. మౌర్య షెరటాన్ హోటల్‌లో గౌరవించారు. ప్రపంచ తెలుగు సమాఖ్య కార్యదర్శి శ్రీమతి శ్రీలక్ష్మీమోహనరావు గారిని ఔత్సాహిక సామాజిక మరియు పారిశ్రామికవేత్తగా గుర్తించి శ్రీ శేఖర్‌గుప్తా, న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సంపాదకుల ద్వారా జ్ఞాపికతో సత్కరించారు.

**SRI RAJARAJESWARI JEWELLERY**

**The Oldest Jewellery Shop in Pondy Bazaar**

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# ఎన్నికల వేళ పటేల్ మంత్రం!


భారతదేశ వర్ధమాన నాయకుల్లో పటేల్‌వంటి దేశనాయకుడుగానీ, ప్రకాశం వంటి ధైర్యస్థైర్య శీలవంతులైన నాయకులొక్కరంటే ఒక్కరు ఉన్నారా? – ఉన్నారంటే వారి పేరు చెప్పండి –

అనిబీసెంట్, మహాత్మాగాంధీ, కామరాజు నాడార్, నిజలింగప్ప, సంజీవరెడ్డి, సంజీవయ్య, జలగం వెంగళరావు, కాసు బ్రహ్మానందరెడ్డి, అంజయ్య, అయ్యదేవర కాళేశ్వరరావు, అనంతశయనం అయ్యంగార్, భక్తవత్సలం వంటి నాయకమణ్యులున్న కాంగ్రెసు పార్టీ యెక్కడ ఉంది? దమ్మున్న నాయకులెక్కడ ఉన్నారు? అసలా త్యాగధనులు నడిపిన పార్టీ అదృశ్యమైంది.

డబ్బులు తిన్నాడో, దస్కం తిన్నాడో అందరి దేవుడవయ్యా – అని పొగడబడి, ప్రజారంజక పాలనచేసిన **వై.ఎస్. రాజశేఖరరెడ్డి** ఒక్కడే మెరుగుపాలన అందించాడు. ఆయన్ను అవినీతిపరునిగా, చిత్రించి చెప్పినవారిలో ఒక్కరంటే ఒక్కడు నీతిపరులున్నారా? నిబ్బరంగా గుండెలమీద చేతులేసుకుని చెప్పండి! వల్లభాయ్ పటేల్, టంగుటూరి ప్రకాశం గారల దేశభక్తికి సాటిరాగల వారెవరూ దేశంలో లేరు.

అవసరం వచ్చింది కదాయని పటేల్ని పొగుడుతున్నారు. సర్వమూ దేశానికి ధారవోసి, ధీరతతో బ్రిటిష్ గుండెల్లో భీతావహం సృష్టించి, సుస్థిర ప్రజాపాలన యిచ్చిన టంగుటూరి ప్రకాశమును తలిచేవారు లేరు. ప్రకాశం గారికి 'భారతరత్న' యివ్వాలని కోరినవారు లేరు. ఐదేండ్లు భారతప్రధానిగా చేసి, ఆర్థికంగా దేశాన్ని పరిపుష్టం కావించిన పి.వి. నరసింహారావుకు 'భారతరత్న' గౌరవం కాదు కదా; ఢిల్లీలో ఆయనకు స్మారక చిహ్నం లేదు. చిన్నా చితకా నాయకులకు శిలావిగ్రహాలు, కాంస్య విగ్రహాలు నెలకొల్పుతున్న తెలుగువారు పి.వి.నరసింహారావుకు ఢిల్లీలోగాని, భాగ్యనగరంలోగానీ ఒక్కటంటే ఒక్క శిలావిగ్రహం లేదు. కృతజ్ఞత లేకపోగా ఆయన్ను అవసాన దశలో కోర్టుల చుట్టూ త్రిప్పిన పాపాన్ని ఐ కాంగ్రెసు యిప్పుడు అనుభవిస్తున్నది.

**సోనియాగాంధీ త్యాగభావంతో ప్రధాని పదవికి రాలేదంటారు. ఆమె చాలా తెలివైనది. ప్రధాని కన్నా, ఇతరులకన్నా చక్రం తిప్పే యు.పి.ఐ. ఛైర్మన్ పదవిని చేబట్టి, ఇందిర కన్నా నియంతగా వర్తిస్తున్నది. జవహర్‌లాల్ నెహ్రూ తరంలో కూడా ఇంతటి నిరంకుశ విధానమమలు కాలేదు. కానీ ఆ వంశ తీరుగా, తెలుగు దేశంలో చరిష్మా పెంచుకుని, తెలుగు ఎంపి.ను పదవుల వ్యామోహంలో పడవేసి, తెలుగువారిని దద్దమ్మలుగా చేసి ఆడిస్తు న్నది. ఎన్ని అక్రమాలు జరిగినా ఆవిడకు ఎదురుపడి మాట్లాడలేరు. దాసాను దాసులై మేడమ్ మేడమ్ అంటూ డమ్మీలుగా బ్రతకడం తెలుగువారికి సిగ్గుచేటనిపించడం లేదూ!**



మోడి పటేల్ ప్రస్థాపనం తేవడంతో కాంగ్రెసు పటేల్ మావాడంటున్నది. పలు చెక్కలుగా ఉన్న భారతదేశాన్ని ఒక్క (టి) దేశంగా చేసినవాడు వల్లభాయ్ పటేల్. రాష్ట్రాలను చీల్చాలనే కాంగ్రెసు బిజెపి లిరుపార్టీలు పటేల్ నెలా తమవాడనగలరు? కలిపే విధానం గల పటేల్ను తమవాడనే హక్కు ఎవరికున్నది? ●

# నిజామును పాదాక్రాంతుణ్ణి చేసిన వల్లభాయ్ పటేల్!

బ్రిటిష్ వాళ్ళ బలిమి చూసుకుని, పాకిస్థాన్ కలిమికోసమై నిజాము సుల్తాన్ పాకిస్థాన్ పారిపోయి– భారతదేశం మధ్య నుండే నిజామును మరో ముస్లిమ్‌స్థాన్ ఏర్పరచుదామని పాచికలు వేస్తూ, భారతేతర దేశంగా ఉండాలనుకుంటున్న విషయం, అప్పటి ఉపప్రధాని నిష్కళంక దేశభక్తుడు వల్లభాయ్ పటేల్ గ్రహించాడు.


భారతదేశంలో కలిసేందుకు ససేమిరా అన్న హైదరాబాద్ నిజామును లొంగ దీసుకోవడానికి అప్పటి హోమ్ మంత్రి పదవిని నిర్వహిస్తున్న పటేల్ ఈ విషయాన్ని నెహ్రూ వద్ద ప్రస్తావించేసరికి "నువ్వు మూర్తీభవించిన మతతత్త్వవాదివి" అని కఠినంగా మాట్లాడాడు. వీరిరువురి మధ్య నెహ్రూ వాగ్వాదం తీవ్రంగా జరిగింది. అయినా సరే– దేశానికి నడిబొడ్డునున్న నిజాము కారణంగా జరిగే ప్రమాదాన్ని గ్రహించిన పటేల్ స్వతంత్రంగా నిర్ణయం తీసుకుని, హైదరా బాద్‌కు సైన్యాన్ని పంపి నిజామును లొంగదీసుకున్నాడు! దాసుని తప్పు దండాలతో సరి అన్నట్టు– నిజాము సుల్తాన్ శిరమువంచి నమస్కరిస్తున్న చిత్రాన్ని ఈ వ్యాసంలోనే చూడగలరు.

ఈ విషయాన్ని 1947 సం॥ఐ.ఏ.ఎస్ బాచ్ అధికారి ఎం.కె.కె. నాయర్ మలయాళంలో వ్రాసిన ఓ పుస్తకంలోని విషయాన్ని ఓ దినపత్రిక ఉదహరించింది.

నిజాము కాలంలో నలిగి నల్లేరు బండలయ్యారు మన తెలుగులు, హిందువులు. ఇన్ని బాధలు పడిన ఘోరాలను కాళోజీ, దాశరథి, సురవరం వంటి పెద్దలెందరో గ్రహించి తాము ఒంటరిగా ఉండడం కన్నా– ఆంధ్రప్రదేశ్‌లో విలీనమవడం ఉత్తమం అని గ్రహించారు! బూర్గుల వారి పదవీ త్యాగంతో సీమాంధ్రతో నైజాం విలీనమయింది. ●



వల్లభాయ్ పటేల్‌కు వంచిన తలతో సలాము చేస్తున్న నిజాము సుల్తాన్



# ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి లోక్‌సభ అధ్యక్షుడు, భారత రాష్ట్రపతి పదవుల నధిష్టించిన నీలం సంజీవరెడ్డి

## -ఇరవయ్యవ శతాబ్ది చంద్రుడు!-

ఆత్మాభిమానం కలవాడు, ఎవరికీ (ఒక్క ప్రకాశంగారికి తక్క) తలవంచనివాడు. అందరూ పలికే ఆత్మగౌరవం నిలుపుకున్నవాడు. ఒడిదుడుకులను ఒడిసిపట్టుకున్న వాడు. తెలుగువానిపై తెలుగువాణ్ణి రాష్ట్రపతి పదవికి (సంజీవరెడ్డిపై వరాహగిరిని) పోటీపెట్టి పరాజితున్ని చేసి ఇందిరాగాంధీ ముప్పుతిప్పలు పెట్టినా సహించి, ఓర్పు వహించి, అనంతరకాలంలో ఈ అనంతపుర వాసి అనంత ప్రతిభతో– ఏకగ్రీవంగా రాష్ట్రపతి అయి తన సత్తా చూపాడు.

ముఖ్యమంత్రిగాగానీ, లోక్‌సభ స్పీకర్‌గాగానీ, రాష్ట్రపతిగా గానీ తనదైన ప్రతిభ, ప్రత్యేకత చూపిన మేటి తెలుగువాడు, మత్సరం లేనివాడు ఒక్కడే ఒక్కడు, ఆ ఒక్కడు నీలం సంజీవరెడ్డి! రైతుబిడ్డగా పుట్టి రౌతులా బ్రతికి తాను పుట్టిన నేలపై మరల రైతుగానే జీవించిన సంజీవరెడ్డి శతాబ్ది వేడుకలు జరుపుకుంటున్న వేళ శత సహస్రగొంతులతో జేజేలు పలుకుదాం! జోహార్లు చెబుదాం.

# వృద్ధులకూ ఓ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఉన్నది!

## -మన ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన అక్టోబర్ 1 వృద్ధుల దినం కావడం ఆంధ్రభూమి చేసుకున్న పుణ్యఫలమేమో-

ఆంధ్రభూమిపై వృద్ధులైన పెద్దలందెరో ఉన్నారు! శతాధికంగా 105 సంవత్సరాలు బ్రతికినవారిని నేనెరుగుదును. వారు ఆంధ్రభూమీ, భరతదేశవాసులకెంతో 'మేలు' తలపెట్టారు. కానీ యిపుడు వృద్ధతరమును పట్టించుకునేవారు లేక కృద్ధులవు తున్నారు. మధ్యతరగతి వృద్ధులైతే వధ్యశిలపై ఉంటున్నట్టు ఉన్నారు. వారికి సేవల మాట దేవుఁడెరుగు! వారిని స్మరించుకొనేట్టు అక్టోబర్ 1న అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది! యాదృచ్ఛికంగా అక్టోబర్ 1న, కురువృద్ధులైన వారితో, కర్నూలులో ఏర్పడిన ఆంధ్ర రాష్ట్ర సిద్ధి అచ్చిరాలేదు.

ఎందుకీ విషయం ప్రస్తావించవలసిందంటే– రోమన్ దేశంలో ఒక సామెత వాడుకలో ఉన్నది పునశ్చరణం చేస్తున్నాను!

'అరవై ఏండ్లు దాటిన వృద్ధులను వంతెనమీద నుంచీ, క్రింద ఉన్న జలాశయం లోకి త్రోసెయ్యాలి!' అన్నది రోమన్ సామ్రాజ్యం. సామ్మమోగీమ్యమోకానీ వృద్ధతరం నిరాశ నిస్పృహల్లోకి నెట్టబడుతోంది. దీనికి తగ్గట్టు– పూర్వం స్వీడన్‌లో ఓ వికృత పద్ధతి ఉందని మిరాల్ అనే ఆయన చెప్పిన ఉదంతం మరీ దారుణంగా ఉన్నది. గతంలో స్వీడన్ కుటుంబ సభ్యులు వృద్ధులైన తమ వంశీకుల్ని ఎత్తైన కొండకు నడిపించుకుంటూ వెళ్ళేవారట. కొండ అంచులనుంచీ వారైనా క్రింది లోయలోకి దూకేవారట. లేదా ఆ పనిని అలా తీసుకునే వెళ్ళే ఆ ఇంటివారైనా లోయలోకి తోసేవారట!

మనదేశం వేదభూమి, వేదాలసారం ప్రసారమవుతే, ఇటువంటి జాడ్యం మనదేశంలో కలుగదు. వేదసారాన్ని తెలుపుతూ రామాయణం, భారతం, భాగవంత వంటి గ్రంథాలు మనదేశంలోని నిరక్షరాస్యులను కూడా నీతినియమబద్ధులయ్యేటట్లు చేసింది. ఉమ్మడి కుటుంబాల వ్యవస్థను పూర్తిగా కూల్చలేదు. కానీ పాశ్చాత్య వ్యామోహం కలవారు మాత్రం ధర్మం గడపదాటుతున్నట్లు కనిపిస్తున్నదని. విడి పోయిన కుటుంబాలు కొన్ని, వేఱు కాపురాలవారు కొందరు, పెద్దల అవసరాన్ని గ్రహిస్తున్నారు. కలిసి ఉంటే కలదు సుఖం అనే ధోరణికి రావడం సర్వత్రా శుభకరం.

ఉమ్మడి కుటుంబాల ఆదర్శానికీ తెలుగువారే ప్రథములు. వారే విడి కుటుంబాలూ, భాషా రాష్ట్రంగా విడివడడానికీ కారకులయ్యారు. ఇప్పుడు ఏకభాషారాష్ట్రాన్ని మూడుముక్కలుగా చేయాలనీ చూస్తున్నారు. ●



ఎనబై దాటిన తరువాత అంతకుముందు చాలా సులభంగా కనపడే చాలా పనులు చాలా కష్టమైపోతాయి అంటారు యాన్ మిర్దాల్. స్నానం చేయడం కష్టం. గట్టిమూత తీయడం కష్టం, మెట్లు ఎక్కడం కష్టం. అసలు నడకే కష్టం కావొచ్చు. అలాంటి వయసులో మిరాల్డ్ 'భారత్‌పై అరుణతార' రచన కోసం స్వీడన్ నుంచి వచ్చారు. చెట్టు, పుట్టలుదాటుతూ దండకారణ్యం తిరిగారు. వృద్ధాప్యాన్ని గౌరవించి, తన దేహ ధర్మాల విషయంలో సహకరించిన కామ్రేడ్స్‌ను ప్రశంసిస్తూ, దేశాలమధ్య ఉండే సాంస్కృతిక తేడాల గురించి ప్రస్తావించారు. దేశ పెద్దల పట్ల గల గౌరవాన్ని ప్రస్తుతించారు.

# విశ్వయోగి విశ్వంజీ అమెరికాలోని డాలాస్ నగరంలో దత్తజయంతి నాడు దత్తహోమం చేస్తూండగా హోమజ్వాలలందు దత్తుడి రూపం దృశ్యమైంది!



**విశ్వేశ్వరాయ నవకార్ణవ తారణాయ**
**కీర్ణామృతాయ శశిశేఖర ధారణాయ!**
**కర్పూర కాన్తి ధవళాయ, జటాధరాయ**
**దారిద్ర దుఃఖ దహనాయ నమశ్శివాయ'**

అమెరికా పౌరుల ఆయురారోగ్య సౌభాగ్యములను కాంక్షిస్తూ విశ్వయోగి పర్యటనంతో హోమంతో జరిగింది. న్యూయార్కులోని సాయీ మందిరంలో భక్తుల ఆరోగ్యం కొఱకు ధన్వంతరి హోమం చేసారు!





న్యూజెర్సీలోని సాయీమందిరంలో భక్త జనుల యోగక్షేమాన్ని కోరుతూ ఏకాదశ రుద్ర సహస్ర లింగార్చనం చేసారు డా॥ నోరి దత్తాత్రేయులు, గోటేటి నాగసాయీ ప్రసాద్ దంపతులు విభృతులు కార్యక్రమ విజయానికి అత్యంత విధేయతతో సేవా కార్యక్రమంలోని భక్తుల సౌకర్యాలు చూసారు.

శ్రీ.వి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

# మనకోసమే భగవంతుడు దేదీప్యమానమైన గురువు రూపాన్ని ధరిస్తాడు

- స్వామి వివేకానంద



## చెన్నైలో ప్రముఖాంధ్ర, శ్రీ సుబ్బనరసయ్య కరుణాంబాళ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశనందగిరిస్వామి శతజయంతుత్సవాలు



**గోటేటి వేంకటేశ్వరరావు, గోటేటి శ్రీరామారావు గారు, స్వామి బుద్ధిదానందజీ (శ్రీరామకృష్ణమఠం, చెన్నై), యోగినీ చంద్రకాళీ ప్రసాద మాతాజీ (కాళీవనాశ్రమం, నంబూరు), పూజ్యశ్రీ దండి నిర్మలానందస్వామి (అష్టలక్ష్మి పీఠం, తెనాలి), పూజ్యశ్రీ విద్యాస్వరూపానందగిరి స్వామి (శ్రీ శుకబ్రహ్మాశ్రమం, శ్రీకాళహస్తి), ఆచార్య శ్రీ సముద్రాల లక్ష్మణయ్య గారు**

మన దేశం భరతభూమి, వేదభూమి, కర్మభూమి, సమస్త జ్ఞాన, విజ్ఞానాలకు పుట్టినిల్లు. మహోన్నత మానవశ్రేష్టులైన ఋషి సంతతికి మాతృభూమి. అట్టి పుణ్య భూమిలో దక్షిణభారతదేశంలో వాయులింగక్షేత్రం, దక్షిణకాశిగా ప్రసిద్ధిచెందిన శ్రీకాళహస్తిలో సువర్ణముఖి నదీతీరాన శ్రీ శుకబ్రహ్మాశ్రమం వుంది. ఆ ఆశ్రమ స్థాపకులు శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారి శతజయంతి ఉత్సవాలు, ఆయన గీతాయజ్ఞం జరిగిన ప్రతిపట్టణంలో జరుగుతున్నాయి. 2013 ఏప్రిల్ నెలలో శ్రీకాళహస్తిలో ప్రారంభమైన ఈ ఉత్సవాలు మళ్లీ 2014 మార్చిలో అక్కడ సమాప్తమవుతాయి. స్వామివారు కారణజన్ములు. ఐదుగురు పిల్లలున్న కుటుంబంలో ఆయన మధ్యముడు. పాండవులలో అర్జునుడు మధ్యముడు. కృష్ణార్జునులను నరనారాయణులంటారు. భగవంతుడి నోటినుండి వెలువడిని మాట భగవద్గీత అది నేరుగా విన్న శిష్యుడు అర్జునుడు. ఈ గీతకు ఎంతోమంది వ్యాఖ్యానాలు వ్రాసారు. అందులో విశిష్టమైన వ్యాఖ్య శ్రీ విద్యాప్రకాశనందగిరిస్వామి వారి గీతా మకరందం ఇప్పటివరకూ కొన్ని లక్షల కొద్దీ కాపీలు అచ్చయి పేరు ప్రఖ్యాతులొందిన గ్రంథం. పండితులేకాక సామాన్యులచేత కూడా ప్రశంసించబడిన వ్యాఖ్యానం. ఆయన ప్రవచనానికి వేలకొలది జనం వెళ్లేవారు. సరళమైన భాషలో, తేలికపదాలతో మృదుమధురంగా, అన్నిటికీ మించి చమత్కృతులతో అందరిని ఆకర్షించేది. స్వామి వారు జరిపే గీతాయజ్ఞాలు 18 రోజులుండేవి. అటువంటి యజ్ఞాలు 108 జరిపారు. వీటిలో ముఖ్యమైన పట్టణాలు బొంబాయి, షోలాపూర్, చెన్నై, బెంగుళూరు, మైసూరు, కోలారు , కొల్లేగాల్, ఖర్గపూర్, బళ్ళారి, చిత్తూరు, నెల్లూరు, విజయవాడ, తెనాలి, గుంటూరు, నరసారావుపేట, బందరు, ఏలూరు, కాకినాడ, విజయనగరం, విశాఖ పట్నం, హైదరాబాద్ మొదలైనవి. ఆయన **గీతామకరందమే** కాక **యోగవాశిష్టం,** భారత రత్నాకరం, భాగవతరత్నాకరము, రామాయణరత్నాకరం, ఉపనిషత్‌రత్నాకరం అనే పంచ రత్నాకరాలను, తత్వసారము, మోక్షసాధన రహస్యాలు అనే బృహద్గ్రంథాలను సులభశైలిలో రచించారు. ఇదికాక 'వేదాంతభేరి' అనే మాస పత్రికను విజయవంతంగా తీసుకుని వచ్చారు. (ఇప్పుడూ వస్తూంది) శ్రీవిద్యాప్రకాశానందగిరి స్వామి భారతకథలు చాలా అద్భుతంగా వుంటాయి. ఆంధ్రదేశంలో ప్రవచనం చేసేవారందరూ అందులోని ఒక కథనైనా వారివారి ప్రసంగాలలో ఉదహరించకుండా వుండరు. జెమినీ టి.వీ.లో వారి గీతా ఉపన్యాసం విన్నవారికి పైన వ్రాసిన సత్యాలన్నీ నిజమేనని అతిశయోక్తి కాదని తెలిసే వుంటుంది.

భగవద్గీతలోని 16వ అధ్యాయంలో శ్రీకృష్ణుడు మొదటి మూడు శ్లోకాలలలో (16–1,2,3) అర్జునునితో ఈ విధంగా అంటాడు.

అర్జునా, అభయం, చిత్తశుద్ధి, జ్ఞానయగడి వుండడం, దానం, దమం, యజ్ఞ వేదాధ్యయనం, తపస్సు, సరళత్వం, అహింస, సత్యం, క్రోధరాహిత్యాం, త్యాగం, శాంతి, సర్వ ప్రాణియందు దయ, విషయవాంఛలు లేకపోవడం, బిడియం, చపలత్వం, ద్రోహబుద్ధి, దురభిమానం ఇవన్నీ లేకపోవడం, తేజస్సు, క్షమాగుణం, శుతిత్వం ఈ సద్గుణాలన్నీ దైవీ సంపత్తితో పుట్టినవారిలో మూర్తీభవించి వుంటాయి అన్నాడు శ్రీకృష్ణుడు. ఇవన్నీ మూర్తీభవించిన శ్రీ విద్యాప్రకాశనందగిరిస్వామి. ఆడంబరంలేని యోగి, శుకబ్రహ్మాశ్రమం పేరులోనే వుంది కదా ఆయన అపరశుకుడు. వారి ఆశ్రమంలో ఒక శివాలయం, ఆయన భూరివిరాళాలిచ్చి శ్రీకాళహస్తిలో రెండు కాలేజీలు, భక్తకన్నప్ప కంటి ఆసుపత్రి (ఇక్కడ ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తారు) గ్రామాల్లో వైద్య శిబిరాలు, ఇవికాక ఆధ్యాత్మిక ప్రచారం పూజాపునస్కారాలే కాకుండా ప్రజలకు సేవాదృక్పథంతో, అందునా పేదగ్రామీణ ప్రజలకు వారి ఆశ్రమం ద్వారా ఎన్నో సహాయలందిస్తున్నారు. అట్టి మహోన్నతమూర్తి యొక్క శతజయంతి ఉత్సవాలు మద్రాసులో జరిపే అవకాశం మాకు రావడం పూర్వజన్మ సుకృతం. ఆ ఆశ్రమానికి నేను ఎలా ఆకర్షింపబడ్డానో చెప్పవలసిన బాధ్యత నాకు వుంది. సరిగా 1998, 99 సంవత్సరాలలో కుటుంబ సమేతంగా తిరుమల వెళ్ళాం. అది ఉదయాస్తమాన సేవ ఇదీ పూర్వజన్మ పుణ్యఫలమే. ఒక్క ఆ కలియుగదైవం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు దర్శనం దొరకక క్యూలైన్లలో పడిగాపులు పడి ఇబ్బందులు పడి తీరా ఆయన చెంతచేరి ఆ దివ్యమహా స్వరూపాన్ని చూసిన రెప్పపాటు వేళకే జరగండి అంటూ బయటకొచ్చేసి కోట్లమంది ప్రజానీకంలో కొంతమందికి కలిగిన సదవకాశం

ఈ ఉదయాస్తమాన సేవ ఆ ఏడుకొండలవానిని సలక్షంగా ఆయనకెదురుగ ఒక గంటసేపు కూర్చొనే మహాద్భాగ్యం, ఆ భాగ్యాన్ని 10 ఏళ్ళుగా అనుభవిస్తున్న భాగ్యశాలిని. దర్శనానంతం ఉదయం 5 గంటలకు అక్కడ శ్రీవిద్యాప్రకాశనందగిరి స్వామివారి 'గీతామకరందం' ప్రవచనాల ఆడియోకేసెట్లు 18 కొన్నాను. చెన్నై కారులో తిరిగివస్తూ వింటూ వచ్చాను. అంతే అలా మంత్రముగ్ధుణైపోయాను. ఆ కేసెట్లు ఎన్నిసార్లు విన్నానో నాకే గుర్తులేదు. అన్నిసార్లు విన్న నాకే తెలియకుండా నేను ఆయనపై అభిమానాన్ని పెంచుకున్నాను. క్రమంగా ఆయన గురించి, ఆశ్రమం గురించి తెలుసుకోవాలని ఆరాటం ఎక్కువైంది. నేను ఆశ్రమానికి వెళ్ళినప్పుడు శ్రీవిద్యాస్వరూపానందగిరి స్వామి వున్నారు. ఆయన గురువుకు తగ్గ శిష్యుడు శ్రీరామకృష్ణపరమహంసకు దొరికిన వివేకానందునిలా శ్రీ విద్యాస్వరూపానందగిరి స్వామి ఎంచుకున్న ఆణిముత్యం శ్రీవిద్యాస్వరూపానాందగిరి స్వామి. ఆడంబరం ఏమాత్రం లేని స్వామి. అందరిని సమానంగా చూసే ప్రేమ. ఏదో ఆత్మీయులను పలకరించినంత ప్రేమ, అభిమానం. నేను రెండుమూడుసార్లు శ్రీవిద్యాప్రకాశానంద గిరిస్వామి గురించి జీవిరావు పేజీలో వ్రాసాను. ఒకసారి ఆయనకు ఏకలవ్యశిష్యుణ్ణి అని కూడా రాసుకున్నాను. ఎందుకంటే ఆ గీతా ప్రసంగాలు అంతగా నన్ను ప్రభవింపజేసాయి. ఎక్కడకెళ్ళినా వాటిని ఉదహరించేవాడిని. ఆయన గురించి మాట్లాడేవాడిని. అలా ఆయనచేత ఆకర్షింపబడినవాడిని. శ్రీవిద్యాస్వరూపానందగిరి స్వామి నన్ను చూడడంతోనే రండి ఏకలవ్యశిష్యా అని సంబోధించేసరికి ఆశ్చర్యంతో పాటు ఆనందం కలిగింది. అలా ఆ ఆశ్రమానికి రెండుమూడు సార్లు వెళ్లాను. ఒకసారి శ్రీవిద్యాస్వరూపానందగిరి స్వామివారు మానాన్నగారిని శాలువతో సత్కరిస్తూ, ఇంకో పట్టుశాలువ తెప్పించి నాకు వేశారు. అప్పటి నా ఆనందం వర్ణనాతీతం. ఈ శాలువ నాకు కంచి శంకరాచార్య ఇచ్చినది నీకు ఇస్తున్నాను అన్నారు. ఇంతకన్నా గౌరవం ఇంకేం కావాలి. నేను అభిమానించే ఆరాధించే ఆశ్రమం అనేకన్నా విశ్వవిద్యానిలయం అనాలి. ఎందుకంటే నాకు కలిగిన జ్ఞానబోధ, ఆధ్యాత్మిక ఆనందాన్ని కలుగజేసింది ఆశ్రమస్థాపకులైన శ్రీవిద్యాప్రకాశానందగిరి స్వామే కదా! అలా ఆ ఆశ్రమంపై గౌరవం, అనుబంధం, ఆత్మీయత ఏర్పరచుకున్నాను. ఇక ప్రస్తుతానికి వస్తే స్వామివారి శతజయంతిని చెన్నైలో జరపాలని నిర్ణయించి శ్రీవిద్యాస్వరూపానందగిరి స్వామి నాకు ఫోన్‌చేసి చెన్నైలో శతజయంతి జరపాలి. స్వామి అక్కడ శారదా స్కూల్ గ్రౌండ్స్‌లో రెండు యజ్ఞాలు నిర్వహించారు. ఆ బాధ్యత తీసుకుని చెయ్యి అన్నారు. అంతకన్నా భాగ్యమేముంది. ఒక శిష్యుడికి గురుదక్షిణ సమర్పించే అవకాశం ఎలా దొరికిందో గమనించారా! నేను బయలుదేరి వస్తా ఎలా జరపాలో ఆలోచించమన్నారు. మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి మాడభూషి సంపత్‌కుమార్‌ను కలిసి ఈ ఉత్సవం విశ్వవిద్యాలయంలో జరిగితే హుందాగా, గౌరవంగాను వుంటుందని చెప్పా. డిసెంబర్ 21, 22 శని, ఆదివారాలు స్వామివారి శతజయంతి, భగవద్గీతపై జాతీయ సదస్సుగా రెండు రోజుల కార్యక్రమం దానికి తమిళనాడు గవర్నర్ మాన్యులు శ్రీ కొణిజేటి రోశయ్య గారిచే ప్రారంభిస్తే బాగుంటుందని నిర్ణయించడం, వారితోపాటుగా విశ్వవిద్యాలయం కులపతి, విద్యాలయాల్లో, తెలుగుశాఖాధిపతులను, తెలుగు ప్రముఖులను ఆహ్వానించి స్వామివారు గీతామకరందం ద్వారా చేసిన సేవను, భగవద్గీత ప్రసంగాలను పేపర్ ప్రజెంటేషన్ వంటి కార్యక్రమాలను రూపొందించాం. శనివారం సాయంత్రం మా(ప్రముఖాంధ్ర) తరఫున టి.నగర్‌లోని పిఆర్‌సిసి హాల్‌లో ఆధ్యాత్మిక ఉపన్యాసం ఏర్పాటు చేద్దామని నిర్ణయించి, వీటన్నింటిని స్వామివారికి తెలియపరచి ఆయన అంగీకారం తీసుకున్నాం. ఇవన్నీ 15 రోజుల వ్యవధిలో జరిగిపోయాయి. సంపత్‌కుమార్‌గారు, గంగాధరప్రసాద్‌తో కలిసి స్వామివారి అనుజ్ఞతో, ఆశీస్సుల్తో పనులను వేగవంతం చేస్తూ చకచకా దూసుకెళ్ళిపోయాం. సాయంత్రం మానాన్నగారు ప్రముఖాంధ్ర తరఫున, స్నేహితులు రఘుకుమార్‌తో, ఆయన తాతగారి ట్రస్ట్ సుబ్బ నరసయ్య కరుణాంబాళ్ చారిటబుల్ ట్రస్ట్, ఇంకో స్నేహితుడు తెలుగు బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు శంకరన్, గోపురం కుంకుమ అధినేత శ్రీహరికృష్ణల సహకారంతో గురువుల సందేశాలతో ఆధ్యాత్మిక సభను జయప్రదం గావించాం. వీటన్నింటికి శ్రీవిద్యాప్రకాశానందగిరి గురువు యొక్క ఆశీర్వాదబలం వుండబట్టే అన్నీ బాగా జరిగాయి. 21న ఉదయం శనివారం మద్రాసు విశ్వవిద్యాలయం (మద్రాసు యూనివర్శటీ) రెండు రోజుల సభకు జ్యోతి ప్రజ్వలనగావించి మాన్యులు, గౌరవనీయులు తమిళనాడు గవర్నర్ శ్రీ రోశయ్యగారు ప్రారంభిస్తూ చేసిన ప్రసంగం సభికులను బాగా ఆకట్టుకుంది. ఆయనకు స్వామీజీపై వున్న గౌరవాన్ని ప్రతిబింబించింది. శ్రీశ్రీశ్రీవిద్యాప్రకాశానందగిరి స్వామివారి ప్రసంగాలను తాను విన్నానని, తెనాలిలో ప్రవచనం జరుగుతున్నప్పుడు వెళ్ళి వినేవాడినని, ఆ ప్రవచనాలు ఎంతో గొప్పగా వుండేవనీ, అప్పట్లో స్వామీజి రైలులో వస్తున్నారని తెలిసి స్టేషన్‌లో వేలకొద్ది జనం ఆయనకు స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉండేవారని చెప్పారు. శ్రీ రోశయ్యగారి హస్తవాసి మంచిది. అందుకే రెండు రోజులు సభలు చాలా బాగా జరిగాయి. ఇక నేను ఆధ్వర్యం వహించాను కాబట్టి సాయంత్రం సభ గురించి ఒక నాలుగు మాటలు చెప్పదలచుకున్నాను. సాయంత్రం టి.నగర్ నడిబొడ్డున పాండీబజార్‌కు వందగజాల దూరంలో వున్న పిఆర్‌సిసి సెంటినరీహాలులో 6 గంటలకు అనుకున్నాం. ఈ సభకు శ్రీవిద్యాప్రకాశనందగిరిగారిపై గౌరవంతో ప్రస్తుత పీఠాధిపతి శ్రీవిద్యాస్వరూపానందగిరి స్వామి కోరికపై నంబూరు నుంచి శ్రీచంద్రకాళీప్రసాద మాతాజీగారు, తెనాలి అష్టలక్ష్మి పీఠాధిపతులు శ్రీదండి నిర్మలానంద స్వామివారు, మద్రాసు శ్రీరామకృష్ణ మఠం నుంచి శ్రీ బుద్ధిదానంద మహారాజ్, డాక్టర్ సముద్రాల లక్ష్మణయ్యగారు, విద్యావిశారద శ్రీ గోటేటి శ్రీరామారావు (నాన్నగారు) వేదిక మీద ఆ ఆరుగురు మాట్లాడితే ఎలా వుంటుందో ఊహించండి. వారితోపాటు నేను వారందరి గురించి మాట్లాడుతూ వ్యాఖ్యాతగా ఇంత సాహసం ఎలా చెయ్యగలిగాను. అదీ గురువుల అనుగ్రహమే. అంతటి ఉద్దండుల మధ్య పామరుడైన నన్ను వారి విద్వత్‌లోగాని, వయస్సులోగాని, పాండిత్యంలో కాని ఏ మాత్రం సరితూగని నేను వేదికనెక్కి మాట్లాడగలిగానంటే శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరిస్వామి వారి ఆశీస్సే. సరిగ్గా సభ 6 గంటలకు ప్రారంభించి 8.30 గంటలకు ముగించగలిగాం. మొదటిగా గురువులందరిని పూర్ణకుంభ స్వాగతాన్నిచ్చి వేదికపైకి ఆహ్వానించి, జ్యోతి ప్రజ్వలన, వేదస్వస్తితో ప్రారంభించాం. మొదటిగా స్వాగత వచనాలు ప్రారంభించి నాన్నగారిని స్వామీజీ గురించి ప్రసంగించమని మొదటి స్పీకర్‌గా ఆయన మాట్లాడారు. తరువాత సముద్రాల లక్ష్మణయ్య, బుద్ధిదానందజీ, యోగిని చంద్రకాళీప్రసాదమాతాజీ, దండి స్వామివారి ప్రసంగాలతో వచ్చిన భక్తజనులందరూ పులకించిపోయారు. స్వామిజీలు వారి వారి ప్రసంగాలలో శ్రీవిద్యాప్రకాశానందగిరి స్వామి గురించి, గీతామకరందం గురించి చాలా విషయాలు తెలిపారు. వారి ప్రసంగాలు జనరంజకంగా, ఆహ్లాదకరంగా సాగాయి. వచ్చినవారందరూ ఆనందపరవశులైనారు. ఒక వేదికపై ఒకేసారి నలుగురు స్వామీజీలతో పబ్లిక్ మీటింగ్ చెన్నైలో జరగటం అందునా తెలుగులో ఇదే మొదటిసారి. ఆ స్వామీజీలందరూ స్వాగతించి, వారిని పుష్పమాలాంకృతుల్నీ చేస్తూ, భక్తపూర్వకంగా పండ్లను సమర్పించే అదృష్టం కలుగటం నా పూర్వజన్మ సుకృతం. చివరగా ప్రస్తుత పీఠాధిపతి శ్రీవిద్యాస్వరూపానందగిరి స్వామీజీ మాట్లాడుతూ ఈ ఉత్సవాలు కాళహస్తిలో ప్రారంభించినప్పటి నుంచి ఎక్కడెక్కడ జరిగాయో తెలుపుతూ స్వామివారు చెన్నైలో గీతాయజ్ఞం చేసినందువల్ల చెన్నైలో శతజయంతి ఉత్సవం జరపాలని నిర్ణయించినవెంటనే జీవిరావ్, సంపత్‌కుమార్‌లు గుర్తుకొచ్చారని , ఈ అవకాశం వారికిస్తే బాగుంటుందని తలచి ఈ కార్యక్రమాన్ని జరిపినట్టు తెలిపారు. నేను ఇచ్చిన 15 రోజుల సమయంలో సభలను ఇంత బాగా జరిపినందులకు ఆయనకు ఆనందంగా వుందని తెలిపారు. నన్ను మా స్వామి ఏకలవ్య శిష్యుడని మరొకమారు చెబుతూ ఆయన నాకు పూలమాలను వెయ్యడంతో పులకించి పోయాను. ఇంతకన్నా గౌరవం ఇంకేం కావాలి. అది అంతమంది పెద్దల సమక్షంలో. అది నేను అభిమానించే గురువుయొక్క పూర్ణమైన అనుగ్రహం.

ఆ సభకు చెన్నై తిరుమల తిరుపతి దేవస్థానం నుండి పండితులు వేదాశీర్వచన చేసారు. స్వామివారి ప్రసాదంగా పూలమాలలతో నలుగురు స్వామీజీలను సత్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చెన్నై కమిటీ అధ్యక్షులు శ్రీ ఆనందకుమార్ రెడ్డి, కమిటీసభ్యులు కృష్ణారావు వచ్చి స్వామివారి పట్ల వారి గౌరవమర్యాదలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి గురువు ఆశీర్వాదంతోపాటు, శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీర్వాదం లభించింది కారణమేమంటే శ్రీవిద్యాప్రకాశానందగిరి స్వామివారి పూర్వనామధేయం ఆనందమోహన్, ఆయన శ్రీకృష్ణుని గీత ద్వారా గీతామకరందాన్ని అందించినవారు సరిగ్గా వచ్చిన ఆ ఇద్దరు స్వామివారి ఆశీఃపూర్వక ప్రసాదాన్ని తెచ్చినవారు ఆనందకుమార్‌రెడ్డి, కృష్ణారావు కొన్ని విషయాలు ఇలా జరిగిపోతాయి. వీటికి అర్థాలు వెతకనక్కరలేదు. ఇవన్నీ ప్రత్యక్ష సత్యాలు. ఇంకా ఎంతో రాయాలనుకున్నా భావాలను నాలోనే అణచుకుని, ఇంతటి బృహత్‌కార్యక్రమాన్ని నా చేత జరిపించిన శ్రీవిద్యాస్వరూపానందగిరి స్వామికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మళ్లీ వచ్చేనెల కలుసుకుందాం.

**– గోటేటి వెంకటేశ్వరరావు**